


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 135 | ఆదివారం 22 - 6 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 135 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 22 SUNDAY JUNE 2025 PAGES : 8 Rs :2-00

### విశాఖ సాగర తీరంలో అపూర్వ ఘట్టం..

## 'యోగాంధ్ర' గిన్నిస్ రికార్డు కైవసం



విశాఖపట్నం:ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమం సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విశాఖపట్నం వేదికగా నిర్వహించిన ఈ బృహత్ యోగా ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ఈ అపూర్వ కార్యక్రమంలో మూడు లక్షలకు పైగా ప్రజలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

4వ పేజీలో

### యోగాకు హద్దుల్లేవు..

## వయసుతో పట్టింపు లేదు: ప్రధాని మోదీ



విశాఖపట్నం: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం, జూన్ 21, 2025న విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగాకు వయసు, హద్దులు వంటి పరిమితులు లేవని, ఇది అందరికీ చెందిందని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజల జీవనశైలిలో యోగా అంతర్భాగంగా మారిందని, ఇది ప్రపంచాన్ని ఏకం చేసే శక్తిగా నిలిచిందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన "యోగాంధ్ర" కార్యక్రమాన్ని, ముఖ్యంగా నారా లోకేష్ కృషిని ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,

4వ పేజీలో

### ప్రధాని మోదీకి గిన్నిస్ కానుకగా

## 'యోగాంధ్ర' కార్యక్రమం: మంత్రి లోకేశ్



విశాఖపట్నం: ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేరుస్తున్నారని, దానికి కృతజ్ఞతగా ఆయనకు ఒక గిన్నిస్ రికార్డును కానుకగా అందించాలనే సదుద్దేశంతో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లోకేశ్ తెలిపారు.'

4వ పేజీలో

## అసలైన సినిమా మిగిలే ఉంది'.. గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తన పాత్రపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 11 ఏళ్లలో చూసింది కేవలం న్యూస్ రీల్ మాత్రమేనని, అసలైన సినిమా ఇంకా మిగిలే ఉందని వ్యాఖ్యానించారు. ఏదేమైనా తాను చేయాల్సిన పనులను పార్టీ నిర్ణయిస్తుందని, ఏ బాధ్యతలు అప్పగించినా నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు."ఇప్పటివరకు చూసిందంతా న్యూస్ రీల్ మాత్రమే. అసలైన సినిమా ఇంకా ప్రారంభం కాలేదు. కార్యకర్తలు ఏం చేయాలి, బాధ్యతలు ఏంటనే విషయాన్ని పార్టీ నిర్ణయిస్తుంది. పార్టీ అప్పగించిన బాధ్యతలను నేను నిర్వర్తిస్తా. ఇటీవల రోడ్ల పనుల కంటే వ్యవసాయం ఇతర సామాజిక కార్యక్రమాలపై నేను ఎక్కువగా దృష్టి సారిస్తున్నా" అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 11ఏళ్ల మోదీ పాలన గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన గడ్కరీ.. విదర్భలో రైతుల ఆత్మహత్యలను ఆపేందుకు కృషి చేయాలన్నదే తన కోరిక అన్నారు. తలసరి ఆదాయం విషయంలో ప్రపంచంలో తొలి పది దేశాల్లో భారత్ ఎందుకు లేదని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. దేశ జనాభా ఇందుకు కారణమన్నారు. జనాభా నియంత్రణను భాషా లేదా మతపరమైన సమస్యగా కాకుండా ఆర్థిక సమస్యగా చూడాలన్నారు. చాలా అభివృద్ధి జరుగుతున్నా.. ఫలితాలు మాత్రం అందరికీ అందడం లేదన్నారు. ఇందుకు జనాభా పెరుగుదలే కారణమన్నారు. గత రెండు పర్యాయాల్లో మోదీ ప్రభుత్వం సాధించిన అనేక విజయాలను ఈ సందర్భంగా గడ్కరీ ప్రస్తావించారు.

## యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

### సీఎం చంద్రబాబు



విశాఖపట్నం: యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఒత్తిడి తగ్గి రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖపట్నంలో శనివారం జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు.

4వ పేజీలో

### కడప మున్సిపల్ కమిషనర్ సహా

## ఏడుగురు ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు



కడప: కడప మున్సిపల్ కమిషనర్ సహా ఏడుగురు ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. విధులు సరిగా నిర్వహించలేదంటూ కమిషనర్‌తో పాటు ఉద్యోగులకు మేయర్ సురేశ్‌బాబు నోటీసులు జారీ చేశారు. నిన్న తన అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరు కాలేదని మేయర్ నోటీసులో పేర్కొన్నారు. మేయర్‌కు ఉన్న అధికారం మేరకు షోకాజ్ నోటీసులు ఇస్తున్నట్టు వెల్లడించారు. నోటీసు అందిన వారంలోగా వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. కడప నగర మేయర్ సురేశ్‌బాబు ఒంటెత్తు పోకడతో 48 మంది కార్పొరేటర్ల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. కడప నగరపాలక సర్వసభ్య సమావేశం నిర్వహించి ఈ నెల 22వ తేదీ నాటికి ఆరు నెలలు పూర్తవుతుంది. నిబంధనల ప్రకారం ఆరు నెలలలోపు సర్వసభ్య సమావేశం నిర్వహించకపోతే మేయర్‌తో పాటు కార్పొరేటర్లు కూడా పదవులు కోల్పోతారు. ఈ నేపథ్యంలో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించేందుకు సమావేశ మందిరంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. మేయర్ సురేశ్‌బాబు, వైకాపా కార్పొరేటర్లు అక్కడికి రాలేదు. తన ఛాంబర్ ఆవరణలో వైకాపా కార్పొరేటర్లతో మేయర్ సురేశ్‌బాబు సమావేశాన్ని నిర్వహించారు. ఎజెండాను కార్పొరేటర్ చదవగా మిగిలినవారు ఆ అంశాలను ఆమోదించారు. కడప కమిషనర్ మనోజ్‌రెడ్డి, అదనపు కమిషనర్ రాకేశ్‌చంద్రం, ఎస్ఈ చెన్నకేశవరెడ్డి తమకు సహకరించని కారణంగా వారిని ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ తీర్మానం చేశారు. అయితే నగరపాలకసంస్థకు చెందిన ఏ ఒక్క అధికారీ ఈ సమావేశంలో పాల్గొనలేదు. సమావేశ మందిరంలో ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి, తెదేపాకు చెందిన 9 మంది కార్పొరేటర్లు, కమిషనర్, ఉన్నతాధికారులు వేచి ఉన్నారు. కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తూ కమిషనర్ నోటీసు జారీచేశారు. సమావేశం నిర్వహణకు మరో తేదీని నిర్ణయించుకోవాలని సూచించారు. గడువులోపు సమావేశాన్ని నిర్వహించడం సాధ్యం కానందున మేయర్ సహా 48 మంది కార్పొరేటర్లు పదవులు కోల్పోయే ప్రమాదం ఏర్పడింది.

### యోగా దినోత్సవం సందర్భంగా..

## జగన్ సందేశం



అమరావతి: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. కోట్లాది మంది ప్రజలు యోగా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా వైసీపీ అధినేత జగన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ప్రశాంతతను పెంపొందించడానికి యోగా ఎంతగానో సహాయపడుతుందని చెప్పారు. యోగా మన శరీరం, ఆత్మ రెండింటిపై పని చేస్తుందని తెలిపారు. అలాంటి యోగాను మన జీవితంలో ఒక భాగంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రతిరోజు కాసేపు యోగా చేద్దామని సూచించారు.

## ప్రపంచం మొత్తం విశాఖవైపు చూసింది: మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి: యోగాంధ్రను విజయవంతం చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ఏపీ రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. విశాఖ వేదికగా యోగాంధ్ర అరుదైన రికార్డును సొంతం చేసుకుందని హర్షం వ్యక్తంచేశారు. ప్రపంచం మొత్తం ఒక్కసారిగా ఏపీ వైపు చూసిందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఎనలేని కృషి చేశారని కొనియడారు. ఒక్క విశాఖలోనే కాక రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2 కోట్ల మంది పైగా ప్రజలు యోగాసనాల్లో పాల్గొని చరిత్ర సృష్టించారని తెలిపారు.

### అంతర్జాతీయ యోగా దినోత్సవం

## భారత్‌కు లభించిన గొప్ప గౌరవం

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



విశాఖపట్నం: యోగా అనేది భారతీయులకు దక్కిన అమూల్యమైన గౌరవమని, దీనిని ప్రపంచవ్యాప్తం చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే చెందుతుందని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. విశాఖపట్నంలో శనివారం జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. సూర్య భగవానునికి, యోగ విద్యను అందించిన ఆదియోగి పరమశివునికి, యోగశాస్త్ర రూపంలో మనకందించిన పతంజలి మహర్షికి వందనాలు తెలుపుతూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.

4వ పేజీలో

# కర్షకుల కష్టాలు తీర్చేందుకు విశ్రమించని సాంబన్న

రాయల్ జర్నలిజం ప్రతినిధి పర్చూరు,జూన్ 21: నల్లబర్లీ



పొగాకు రైతుల కష్టాన్ని చూసి చెలించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కష్టాలు తీర్చేందుకు విశ్రమించకుండా కొనుగోళ్లు పరిశీలిస్తూ నూతన కేంద్రాలు ఏర్పాటుకు కృషి చేస్తూ రైతులకు బాసటగా నిలుస్తున్నారు. తనను ఆదరించి హ్యాట్రిక్ విజయం అందించిన ప్రజలకు, రైతాంగానికి ఏ కష్టం రానివ్వకుండా కొండంత అండగా నిలుస్తున్నారు. బర్లీ రైతులకు తన వంతు కర్తవ్యంగా ఆదుకోవాలని లక్ష్యంతో మహా సంకల్పానికి పూనుకున్నారు. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు పర్చూరు, చీరాల, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లోని పలు గ్రామాలలో గోడౌన్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళితో కలిసి పర్చూరు లోని పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించారు. పొగాకు తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. రైతులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పంటను ఆరబెట్టి తీసుకురావాలని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. పొగాకు ప్రతి రైతుకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు పంట వెనక్కి వెళ్లకూడదని రైతు పంట కొనుగోలు చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రైతుల పండించిన బర్లి పొగాకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం మార్క్ఫెడ్ ను రంగంలోకి దించిన విషయం విధితమే... కొనుగోలు చేసిన బర్లీ నిల్వలను స్టోరేజ్ చేసేందుకు సరైన వసతులు లేక పోవడంతో ముందస్తుగా అందుబాటులో ఉన్న గోడౌన్లను పరిశీలించారు. మరోవైపు నూతన కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తూ.... రైతులకు ధైర్యం చెబుతూ... ముందుకు సాగుతున్నారు. బర్లీ చివరాకు వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

**అధికారులను సమన్వయం చేస్తూ...ముందుకు సాగుతూ...**



బర్లీ పొగాకు సమస్య పై ఎమ్మెల్యే ఏలూరి ఆదినుంచి విశేష కృషి చేశారు. ఎట్టకేలకు ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా బర్లీ కొనుగోలుకు ప్రక్రియ శ్రీకారం చుట్టింది. అయితే ప్రభుత్వం ఇప్పటివరకు పొగాకు కొనుగోలు చేసిన దాఖలాలు లేవు. అయితే ప్రభుత్వం తరఫున పూర్తిస్థాయిలో పొగాకు కొనుగోలుకు విస్తృత ఏర్పాటు చేస్తున్నారు. పంటకు సంబంధించి నిల్వ సామర్థ్యం ఉన్న గోడోన్ల ను అందుబా టులోకి తెచ్చేందుకు ఎమ్మెల్యే ఏలూరి పత్తిపాడు నియోజకవర్గంలోని బికేపాలెం, కాకుమాను, పర్చూరు, చీరాల, ఇంకొల్లు, పర్యటించి గోడోన్ల ను సందర్శించారు. వ్యవసాయ మార్కెటింగ్ రెవిన్యూ అధికారులను సమన్వయం చేస్తూ...కొనుగోలుకు సంబంధించి రైతులు అవగాహన కల్పిస్తూ నిరంతరం రైతులతో కలిసి పర్యటిస్తున్నారు.

**రెండు నూతన కేంద్రాలు ప్రారంభం...**

బర్లీ పొగాకు కొనుగోలుకు సంబంధించి నూతనంగా బి కే పాలెం, నాగులపాలెం లలో రెండు కేంద్రాలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, జిల్లా కలెక్టర్ వెంకట మురళిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు 20 శాతం లోపు తేమ ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు.అధికంగా ఉంటే కొనుగోలు కేంద్రాలలో తిరస్కరిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగులపాలెంలో ఓ రైతు చెందిన పొగాకు కొనుగోలకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి స్వయంగా ఎన్రోల్ చేశారు. అనంతరం చీరాలలోని కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తో కలిసి చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య తో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సందర్శించారు. అనంతరం ఇంకొల్లులోని గోడాలను ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహించారు.

# యోగాంధ్ర కార్యక్రమం విజయంలో తహసిల్దార్ సేవలు భేష్

రాయల్ జర్నలిజం ప్రతినిధి (బాపట్ల) జూన్ 21 : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం విజయంవంతం కావడంలో జిల్లా స్థాయి అధికారులు, బాపట్ల తహసిల్దార్ షలీమా సేవలు భేష్ అని జిల్లా కలెక్టర్ వెంకట మురళి అన్నారు. యోగాంధ్ర ముగింపు కార్యక్రమాన్ని శనివారం బాపట్ల మండలం సూర్యలంక సముద్రతీరం వద్ద సుమారు 8వేల మంది తో నిర్వహించారు. బాపట్ల కేంద్రంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ఊహించని స్థాయిలో విజయవంతం అయిందని చిన్నారుల నుండి వృద్ధుల వరకు యోగా కార్యక్రమాలు చేసి వారి యోగ ప్రాముఖ్యతను మరింత మందికి తెలియచేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది అన్నారు. మండల స్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రత్యేక కృషి చేశారని వారందరినీ ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చీరాల ఎమ్మెల్యే కొండయ్య తో కలిసి శాలువాలతో ప్రతి ఒక్క అధికారిని ఘనంగా సన్మానించారు.



# పర్యావరణాన్ని కాపాడటంతో పాటు ప్రతి విద్యార్థి మొక్కలను నాటే బాధ్యత తీసుకోవాలి

రాయల్ జర్నలిజం ప్రతినిధి (యద్దనపూడి) జూన్ 21 : పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ కాపాడడంతో పాటు ప్రతి విద్యార్థి మొక్కలను నాటే బాధ్యత తీసుకోవాలని యద్దనపూడి ఎం.డి.ఓ జావేద్ అన్నారు. మండలంలోని అనంతరం గ్రామములో శనివారం సచివాలయం ఆధ్వర్యంలో పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పలుచోట్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా యద్దనపూడి ఎం.డి.ఓ జావేద్ మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులను బట్టి ప్రతి ఒక్కరు మొక్కలను పెంచి భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు, కనుక ప్రతి ఒక్కరు మొక్కలు



నాటి వాతావరణ కాలుష్యం తగ్గించాలని కోరారు. డిప్యూటీ ఎం.డి.ఒ పి.టీ.వి కృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో పచ్చదనం పెరిగినప్పుడు వర్షాలు సకాలంలో కృషి పంటలు సక్రమంగా పంటలు పండే దానికి అవకాశం ఉందన్నారు. గృహాల చుట్టు ప్రక్కల ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటాలి అన్నారు.మొక్కలు నాటే కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి మోహన్ బాబు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాఘవరెడ్డి, పి. డి కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు రామ మోహన్, యోహాను, గ్రామ నాయకులు తారక రామారావు, వంశీకృష్ణ, మానుకొండ సాంబశివరావు,యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జులై 5వ తేదీన కోర్టు ఆవరణలోనే జాతీయ లోకదాలత్

రాయల్ జర్నలిజం ప్రతినిధి (పర్చూరు) జూన్ 21 : రాజీయే రాజమార్గమని, ఇరువర్గాలు మధ్య రాజీ పడదగే కేసులను లోకదాలత్ లో పరిష్కరించుకోవాలి సీనియర్ సివిల్ జడ్జి పి. శాంతి తెలిపారు. శనివారం స్థానిక కోర్టు హాల్లో పోలీస్ అధికారులతో సమీక్షించారు. సీనియర్ జడ్జి మాట్లాడుతూ జులై 5వ తేదీన కోర్టు ఆవరణలో జాతీయ లోకదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసి రాజీ పడదగిన క్రిమినల్ కేసులు ఇరువర్గాల వారితో సామరస్యంగా మాట్లాడి వారి సమ్మతితో కేసులను లోకదాలత్ లో పరిష్కారమైనటట్లు చూడాలని తెలిపారు. లోకదాలత్లో పరిష్కారం అయ్యే కేసులకు పై అప్పిలు ఉండదని తెలిపారు. ఇరు వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సీఐ భుజంగరావు, ఇంకొల్లు ఏఎస్ఐ నాగలక్ష్మి, పర్చూరు, ఇంకొల్లు, కారంచేడు కోర్ట్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.



# అబద్ధపు హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం యువతను కూడా మోసం చేసింది



రాయల్ జర్నలిజం ప్రతినిధి (బాపట్ల) జూన్ 21 : యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అబద్ధపు హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పించకుండా మోసం చేస్తుందని రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు మెరుగు చందన్ నాగ్ అన్నారు. శనివారం స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన యువత పోరు కార్యక్రమం ద్వారా చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు.అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినప్పటికీ ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన వాగ్దానాల్లో సూపర్ సిక్స్ హామీల్లో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని నిరుద్యోగులైన ప్రతి ఒక్కరికి నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారన్నారు.ఇచ్చి వీటిలో ఏ ఒక్కటిని అమలుపర్చకపోవడం పై ఈనెల 23న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో యువత పోరుకు శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పారు.ఈ యువత పోరు ధర్నాలో నిరుద్యోగులు, యువత వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం యువత పోరు పై గోడపత్రులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు,కోక్కిలిగడ్డ చెంచయ్య, డేవిడ్, పాలపర్తి గోపి, నక్క వీరారెడ్డి,జయ భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద

# ఘనంగా నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర




రాయల్ జర్నలిజం (బాపట్ల) జూన్ 21 : మెరుగైన సమాజాన్ని నిర్మించడమే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రధాన లక్ష్యమని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా డా.విజయమ్మ మాట్లాడుతూ ప్రజలు అందరు నీటిని పొదుపుగా ఉపయోగించాలని, నీటి వృధాను తగ్గించడం మరియు నీటి వనరులను పరిరక్షించాలని సూచించారు. వర్షపు నీటిని సేకరించి, నిల్వ చేసి అవసరమైనప్పుడు ఉపయోగించుకావాలని, వ్యర్థ జలాలను శుద్ధి చేసి, తిరిగి ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలనీ, సురక్షితమైన తాగునీరు మరియు పరిశుభ్రమైన నీటి వనరులను అందించడం ద్వారా ప్రజలు ఆరోగ్యావంతంగా ఉంటారని సూచించారు. మన ఆంధ్రప్రదేశ్ ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చి దిద్దేటట్లు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలనీ ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, జిల్లా వైద్యాధికారి కార్యాలయల సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదల ఆకలి తీర్చేందుకై ఏర్పాతుచేసినదే అన్నా క్యాంటీన్



రాయల్ జర్నలిజం ప్రతినిధి(చీరాల)జూన్ 21 : నిరుపేదల ఆకలి తీర్చేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి పేదవాడి ఆకలి తీరుస్తున్నారని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. పట్టణంలోని మునిసిపల్ కార్యాలయ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ ను నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి మద్దలూరి మహేందర్ నాథ్, తనయుడు గౌరీ అమర్నాథ్ లతో కలసి శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంటిన్ లో ఉన్న భోజనాన్ని స్వయంగా వడ్డించి, క్యాంటీన్ నాణ్యతను ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అన్నా క్యాంటీన్ ద్వారా పేదలకు అందిస్తున్న భోజనం సదుపాయం పై పలువురికి అవగాహన కల్పించారు. పేదలందరూ అన్నా క్యాంటిన్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట పలువురు కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మెరుగైన, ఆహ్లాదకరమైన, సంతోషకరమైన, జీవితం మలుచుకోవాలంటే

# యోగా తోనే సాధ్యపడుతుంది



రాయల్ జర్నలిజం ప్రతినిధి (బాపట్ల) జూన్ 21 : యోగా వలన కలిగే లాభాలను, ప్రయోజనాలను తెలుసుకొని దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సూర్యలంక బీచ్ లో యోగ కార్యక్రమాన్ని 10వేల మందితో ఘనంగా నిర్వహించారు. యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, చీరాల శాసనసభ్యులు ఎం.మాలకొండయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో కేర్ యోగా నాచురోపతి మెడికల్ కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన యోగా ప్రదర్శనలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి జేత జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటింపజేసుకొని 175 దేశాలలో ఈరోజు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. నెల రోజుల నుండి ఈ కార్యక్రమాన్ని జిల్లాలో, మండలాల్లో, ప్రతి పంచాయతీలో జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రాచీన కాలం నుండి గురువులు, మహర్షులు, ఋషులు మానవ జీవితాన్ని సాధారణంగా కాకుండా ఒక మెరుగైన జీవితం గా ఆహ్లాదకరమైన, సంతోషకరమైన, జీవితం గా ఎలా మలుచుకోవాలని ఉద్దేశంతో పరిశోధించారని అన్నారు. మనం దైనందిన జీవిత ప్రవాహంలో కొట్టుకుపోయే క్రమంలో చిన్న వయసులోనే వృద్ధులుగా తయారవుతున్నామని అన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామని అన్నారు. ఎక్కువ సంవత్సరాలు జీవించినప్పటికీ అది ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన, ఆనందదాయకమైన జీవితం గడపటంలేదని అన్నారు. మహర్షులు ప్రాచీన గురువులు కనిపెట్టినటువంటి ప్రకృతి రహస్యం యోగా అని అన్నారు. యోగ వలన ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చుని తెలిపారు. జీవన క్రమంలో వచ్చి అనారోగ్యాలు దరిచేరవన్నారు. ఇంతటి మహోత్తరమైన విషయాన్ని వారు కనుగొని మనకు తెలియజేసి పరంపరగా కొనసాగుతూ భారతీయులు జీవితంలో వెలుగొందుతున్నారని అన్నారు. యోగాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితికి పరిచయం చేసి ప్రపంచానికి పరిచయం చేసిన రోజు ఈ రోజని ఆయన తెలిపారు. ఈ రోజున అంతర్జాతీయ దినోత్సవం ఆంధ్ర రాష్ట్రంలో జరుపుతున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈరోజు జాతీయ యోగా దినోత్సవంను విశాఖపట్టణంలో 5 లక్షల మందితో ఏకబిగిన నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇది గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో ఎక్కుతుందన్నారు. ఈరోజు గతంలో గుజరాత్ లో ఉన్న రికార్డులను మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు చెరిపేస్తున్నారని, వాటిని తిరగరాస్తున్నారని అన్నారు. యోగ వలన ప్రయోజనాలు, లాభాలు అందరికీ తెలియాలన్నారు. యోగులు, మునులు, మహర్షులు అందించటువంటి విలువైన ఈ విషయాలను గ్రహించి భావి భారత తరాలు ఈ పరంపరను కొనసాగించాలని అన్నారు. వారి జీవితాలను ఆహ్లాదం, ఆనందం గా ఉంచుకోవాలన్నారు. 2047 నాటికి భారత దేశం వికసిత్ భారత్ లక్ష్యంగా, ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంతో పనిచేస్తున్నారని తెలిపారు. మనకి ఆర్థిక, సంక్షేమ లక్ష్యాలు నెరవేరుతాయని అన్నారు. మనందరం సుభిక్షంగా ఉంటామని అన్నారు. మన ఆరోగ్యం అంతే నాణ్యమైన, మెరుగైన, ఆహ్లాదకరమైన, సంతోషకరమైన మంచి జీవితాన్ని అనుభవించడానికి స్వర్ణాంధ్రతో పాటు యోగాంధ్ర వైపు మనం వెళుతున్నామని తెలిపారు.



ఈరోజు 3 శనివారం మన రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజం వైపు ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని ఆయన అన్నారు. బాపట్ల నియోజకవర్గంలో సూర్యలంక బీచ్ లో జిల్లా స్థాయి 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం ఇంత ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు అధికారులకు, విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ, యోగాంధ్రవలన ఆరోగ్యం, ఆనందం ప్రతి మనిషికి దక్కాలని ఆయన అన్నారు. యోగాంధ్ర ను ఒక ప్రభుత్వ కార్యక్రమంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులు ఎక్కించే లక్ష్యంతో ముందుకు వెళు న్నామని తెలిపారు. యోగాంధ్ర ద్వారా యోగాను నేర్పించడం, ప్రతిరోజు చేయించడం, యోగాను రోజు చేయటం వలన మంచి ఆరోగ్యంతో మన దైనందిన కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటామని,



తెలివిగా ఆలోచిస్తామని ఆయన అన్నారు. అదే హుషారుతో భారత దేశమంతా మన పనితనం వలన భారతావని ప్రపంచ దేశాల్లో జేరి ఈరోజు 4 స్థానంలో ఉందన్నారు. రాబోవు రోజుల్లో 2047న వికసిత్ భారత్ వైపు వెళ్తున్నామని అన్నారు. అంతకంటే ముందే మొదటి లేక రెండవ స్థానంలో ఉంటాం అనే సందేహం లేదన్నారు. అందరం ఏ పని చేసినా ఇష్టపడి, క్రమశిక్షణతో, సమయానికి పూర్తిచేసే విధంగా



పనిచేయాలన్నారు. యోగాను ప్రతిరోజు అలవర్చుకోవాలి, దానివల్ల ఆరోగ్యం, ఆనందమే కాకుండా కుటుంబానికి తద్వారా దేశానికి మేలు చేసే ఆలోచన ఉంటుందన్నారు. మనందరం బాగుండాలి కలిసి ఉండాలి అని అన్నారు. ఎన్నో మతాలు, కులాలు, దైవాలు,దైవత్వాలు, సాంప్రదాయాలు, సంస్కృతులు కలిసి ఉన్న భారతమాత ముద్దుబిడ్డలం అని అన్నారు. భారతదేశంలో పుట్టినందుకు మనందరం గర్వపడాలని అన్నారు. రాష్ట్రంలో మనలను మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అన్నారు. జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ వారి సూచన మేరకు పనిచేస్తూ 22వ స్థానంలో ఉన్న జిల్లాను 5వ స్థానానికి తీసుకువచ్చే విధంగా కృషి చేసినందుకు అభినందనలు తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని ఒకటి లేక రెండవ స్థానాల్లో, రాష్ట్రాన్ని మొదటి స్థానంలో, బాపట్ల జిల్లాను ఒకటి లేక రెండవ స్థానంలోకి తీసుకురావడానికి మనందరి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య మాట్లాడుతూ, ప్రపంచంలోని సమస్త మానవాళికి యోగా వలన మంచి జరగాలని ఆయన అన్నారు. ఈ సాంప్రదాయాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి దృష్టికి తీసుకువెళ్లి ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవడానికి అనుమతి సంపాదించారని, జూన్ 21న యోగా దినోత్సవం గా జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్లోని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా, ఆనందంగా, ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. యోగాను దయనందన జీవితంలో ఒక భాగం చేసుకొని సాధన చేయాలని అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు ఇంత ఘనంగా నిర్వహించడానికి కారుకులైన అధికారులను, యోగా గురువులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, చీరాల శాసనసభ్యులు ఎం.మాలకొండయ్య శాలువా మరియు మెమొంటో లతో సత్కరించారు. యోగా కార్యక్రమం అనంతరం బాపట్ల నగరవణంలో జిల్లా కలెక్టర్, బాపట్ల శాసనసభ్యులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి.గ్లోరియా, జిల్లా అధికారులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల వ్యవసాయ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



రాయల్ జర్నలిజం ప్రతినిధి (బాపట్ల) జూన్ 21 : శరీరాన్ని, మనసుతో అనుసంధానం చేసే అద్భుతమైన ప్రక్రియ యోగ అనీ, ఇది సహజమైన మార్గమనీ, ఆసనాల ద్వారా అవయవ మర్దనజరిగి అలసిన దేహానికి చక్కని ఉపశమనం లభిస్తుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యవసాయ కళాశాలలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించబడిన యోగ ప్రదర్శన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి డీన్ మాట్లాడుతూ యోగ సాధన విద్యార్థులకు అత్యంత ఆవశ్యకరమైన అంశమనీ, ప్రాచీనమైన ఈ విద్యను అనుసరించడం ద్వారా శరీరాన్ని, మనసుని అదుపులో ఉంచుకోవచ్చని, తద్వారా సాధకుడు సర్వశక్తివంతుడు అవుతాడని, విద్యార్థులు తమను పట్టి పీడిస్తున్న ఆందోళన, నిస్పృహ, ఒంటరితనం, ఆత్మన్యూనత వంటి మానసిక రుగ్మతలను యోగ ద్వారా అధిగమించవచ్చన్నారు. అంతేకాకుండా ఆధునిక జీవన శైలిలో సర్వ సాధారణ సమస్యలైన మధుమేహం, అధిక రక్తపోటు, నడుము, మోకాళ్ళ నొప్పులు వంటి ఎన్నో శారీరక సమస్యలకు యోగ ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. బాపట్ల శ్రీ రామకృష్ణ సేవా సమితి యోగ నిపుణులు సంతోష్ కుమార్, వారి బృందంతో కలిసి యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విజయ్ కుమార్, రవీంద్ర రెడ్డి కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## యోగాకు హద్దుల్లేవు..

# వయసుతో పట్టింపు లేదు: ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, ప్రతాపరావు జాదవ్, డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని, భూపతిరాజు శ్రీనివాసవర్మ తదితరులు హాజరయ్యారు.

**యోగా ప్రస్థానం – ప్రపంచ ఏకీకరణ**

గత దశాబ్ద కాలంలో యోగా ప్రయాణాన్ని తాను గమనిస్తున్నానని, ఐక్యరాజ్యసమితిలో జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా గుర్తించాలని భారత్ ప్రతిపాదించినప్పుడు అతి తక్కువ సమయంలోనే 175 దేశాలు మద్దతు పలికాయని ప్రధాని గుర్తుచేశారు. ఇది కేవలం ఒక ప్రతిపాదనకు మద్దతు మాత్రమే కాదని, మానవాళి శ్రేయస్సు కోసం ప్రపంచం చేసిన సామూహిక ప్రయత్నమని ఆయన అభివర్ణించారు. "ఈ రోజు, 11 సంవత్సరాల తర్వాత, యోగా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజల జీవనశైలిలో భాగమైంది. దివ్యాంగులు బ్రెయిలీ లిపిలో యోగా శాస్త్రాన్ని చదవడం, శాస్త్రవేత్తలు అంతరిక్షంలో యోగా చేయడం, యువత యోగా ఒలింపియాడ్‌లలో పాల్గొనడం గర్వకారణం" అని మోదీ అన్నారు. సిడ్నీ ఒపేరా హౌస్ మెట్ల నుంచి ఎవరెస్ట్ శిఖరం వరకు, సముద్ర విస్తీర్ణం వరకు ప్రతిచోటా "యోగ అందరిదీ, అందరి కోసం" అనే సందేశం ప్రతిధ్వనిస్తోందని ఆయన పేర్కొన్నారు.

**యోగాంధ్రకు ప్రధాని ప్రశంసలు**

ఆంధ్రప్రదేశ్‌లో యోగా దినోత్సవ కార్యక్రమాల నిర్వహణ అద్భుతంగా ఉందని ప్రధాని మోదీ కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం "యోగాంధ్ర" అనే అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రశంసించారు. "యోగ కార్యక్రమాన్ని సామాజికంగా ఎలా నిర్వహించాలో, సమాజంలోని అన్ని వర్గాలను ఎలా భాగస్వాములను చేయాలో నారా లోకేష్ గారు గత నెల, నెలన్నర రోజులుగా సాగిన యోగాంధ్ర ప్రచారంలో చేసి చూపించారు. ఇందుకోసం సోదరుడు లోకేష్ ఎన్నో అభినందనలకు అర్హులు. ఇలాంటి కార్యక్రమాలను సామాజిక స్థాయిలో ఎంత లోతుగా తీసుకెళ్లవచ్చో లోకేష్ చేసిన పనిని ఒక నమూనాగా చూడాలి" అని ప్రధాని మోదీ అన్నారు. యోగాంధ్ర ప్రచారంతో 2 కోట్లకు పైగా ప్రజలు అనుసంధానమయ్యారని తనకు తెలిసిందని, ఈ ప్రజా భాగస్వామ్య స్ఫూర్తే వికసిత భారత్‌కు మూలాధారమని ఆయన పేర్కొన్నారు.

**ఒకే భూమి – ఒకే ఆరోగ్యం**

ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవ ఇతివృత్తం "ఒకే భూమి %-% ఒకే ఆరోగ్యం కోసం యోగా" అని ప్రధాని తెలిపారు. "భూమిపై ప్రతి జీవి ఆరోగ్యం ఒకదానితో ఒకటి ముడిపడి ఉందనే లోతైన సత్యాన్ని ఈ ఇతివృత్తం ప్రతిబింబిస్తుంది. మానవ శ్రేయస్సు మనం పండించే నేల ఆరోగ్యంపైనా, మనకు నీరందించే నదులపైనా, మన పర్యావరణ వ్యవస్థను పంచుకునే జంతువుల ఆరోగ్యంపైనా, మనల్ని పోషించే మొక్కలపైనా ఆధారపడి ఉంటుంది. యోగా ఈ పరస్పర సంబంధాన్ని మనకు మేల్కొలుపుతుంది" అని మోదీ వివరించారు.

**శాంతి, సమగ్రతకు యోగా**

ప్రస్తుతం ప్రపంచం అనేక ఒత్తిళ్లతో సతమతమవుతోందని, పలు ప్రాంతాల్లో అశాంతి, అస్థిరత నెలకొన్నాయని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో యోగా శాంతి దిశగా మార్గం చూపుతుందని అన్నారు. "మానవాళికి కాస్త విరామం ఇచ్చి, శ్వాస తీసుకుని, సమతుల్యం సాధించి, తిరిగి సంపూర్ణంగా మారడానికి యోగా ఒక పాజ్ బటన్ లాంటిది" అని ఆయన వర్ణించారు. అంతర్గత శాంతి ప్రపంచ విధానంగా మారే "మానవాళి కోసం యోగా 2.0"కు ఈ యోగా దినోత్సవం నాంది పలకాలని ఆయన ఆకాంక్షించారు.

**యోగా పరిశోధన, ప్రోత్సాహం**

యోగా విజ్ఞానాన్ని ఆధునిక పరిశోధనలతో మరింత బలోపేతం చేయడానికి భారత్ కృషిచేస్తోందని ప్రధాని తెలిపారు. దేశంలోని ప్రముఖ వైద్య సంస్థలు యోగాపై పరిశోధనలు చేస్తున్నాయని, ఎయిమ్స్ పరిశోధనలో గుండె, నరాల సంబంధిత రుగ్మతల చికిత్సలో, మహిళల ఆరోగ్యం, మానసిక శ్రేయస్సులో యోగా కీలక పాత్ర పోషిస్తున్నట్లు తేలిందని ఆయన వెల్లడించారు. నేషనల్ ఆయుష్ మిషన్ ద్వారా యోగా, వెల్‌నెస్ మంత్రాన్ని ముందుకు తీసుకెళు_న్నామని, డిజిటల్ టెక్నాలజీ కూడా ఇందులో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. యోగా పోర్టల్, యోగేంద్ర పోర్టల్ ద్వారా దేశవ్యాప్తంగా 10 లక్షలకు పైగా కార్యక్రమాలు నమోదయ్యాయని తెలిపారు. భారత్ ప్రపంచానికి ఉత్తమ హీలింగ్ కేంద్రంగా మారుతోందని, ఇందుకు ప్రత్యేక ఈ-ఆయుష్ వీసాలు కూడా అందిస్తున్నామని ఆయన చెప్పారు.

**స్థూలకాయంపై పోరుకు పిలుపు**

ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్థూలకాయం సమస్యపై కూడా దృష్టి సారించారు. "పెరుగుతున్న స్థూలకాయం ప్రపంచానికి పెద్ద సవాలు. దీనికోసం మన ఆహారంలో 10% నూనె వాడకాన్ని తగ్గించే ఛాలెంజ్‌ను కూడా ప్రారంభించాను. ఈ ఛాలెంజ్‌లో చేరాలని దేశ, ప్రపంచ ప్రజలకు మరోసారి పిలుపునిస్తున్నాను. నూనె వాడకం తగ్గించడం, అనారోగ్యకరమైన ఆహారాన్ని నివారించడం, యోగా చేయడం మెరుగైన ఫిట్‌నెస్‌కు మూలికలు" అని ఆయన సూచించారు. యోగాను ఒక ప్రజా ఉద్యమంగా మార్చి, ప్రపంచాన్ని శాంతి, ఆరోగ్యం, సామరస్యం వైపు నడిపించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నాయకత్వాన్ని, ప్రజలను అభినందిస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న యోగా అభ్యాసకులకు, యోగా ప్రేమికులకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రధాని మోదీకి గిన్నిస్ కానుకగా

# 'యోగాంధ్ర' కార్యక్రమం: మంత్రి లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)

'మేము ఊహించిన దానికంటే ఎక్కువ మంది ప్రజలు యోగాంధ్ర కార్యక్రమానికి తరలివచ్చారు. ప్రజలలో వెల్లివిరిసిన చైతన్యం కారణంగానే యోగాంధ్ర ఇంతటి ఘన విజయం సాధించింది. ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపునకు స్పందించి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు" అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ముగియడానికి పటిష్టమైన ఏర్పాట్లే కారణమని ఆయన అన్నారు. "ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు నాపై మరింత బాధ్యతను పెంచాయి. యోగాంధ్ర కార్యక్రమం కేవలం ఒక ఈవెంట్ కాదు. ఇది యావత్ ఆంధ్రుల విజయం" అని లోకేశ్ తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికల గురించి మాట్లాడుతూ... "పరిపాలన సౌలభ్యం కోసమే అమరావతిని రాజధానిగా ఏర్పాటు చేశాం. అయితే, అభివృద్ధిని అన్ని ప్రాంతాలకూ వికేంద్రీకరిస్తాం" అని లోకేశ్ స్పష్టం చేశారు. "విశాఖపట్నం నగరాన్ని దక్షిణ భారతదేశంలోనే అత్యున్నతమైన ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పం. దీని ద్వారా విశాఖలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం," అని మంత్రి నారా లోకేశ్ వివరించారు.

## విశాఖ సాగర తీరంలో అపూర్వ ఘట్టం..

# 'యోగాంధ్ర' గిన్నిస్ రికార్డు కైవసం

(మొదటి పేజీ తరువాయి)

విశాఖ నగరంలోని సుందరమైన రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు విస్తరించిన సుదీర్ఘ మార్గంలో లక్షలాది మంది ప్రజలు ఏకకాలంలో వివిధ యోగాసనాలు వేశారు. క్రమశిక్షణతో, సమన్వయంతో సాగిన ఈ యోగా ప్రదర్శన చూపరులను అబ్బురపరిచింది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఒకే చోట, ఒకే సమయంలో యోగా చేయడం ద్వారా గతంలో గుజరాత్‌లోని సూరత్‌లో నమోదైన రికార్డును 'యోగాంధ్ర-2025' అధిగమించడం విశేషం. ఈ భారీ జనసమీకరణతో గతంలో సూరత్‌లో 1,47,952 మందితో నెలకొల్పిన యోగా రికార్డును విశాఖ అధిగమించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని పలువురు అభిప్రాయ పడ్డారు. ఈ గిన్నిస్ రికార్డు సాధించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ కీర్తి ప్రతిష్ఠలు అంతర్జాతీయ వేదికపై మరోసారి ఇనుమడిం చాయి. విశాఖ సాగర తీరం ఈ చారిత్రక ఘట్టానికి సాక్ష్యంగా నిలిచింది.

# జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ కు ముఖ్యమంత్రి ప్రశంస

విశాఖపట్నం, జూన్ 21: అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల క్రతువును అత్యంత విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. ఆయన కృషిని, ప్రణాళికను అభినందించారు. యోగా వేడుకల అనంతరం కలెక్టరేట్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఎం మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమ నిర్వహణలో అధికార యంత్రాంగం కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా విశాఖపట్నం జిల్లా కలెక్టర్ శక్తివంచన లేకుండా కృషి చేశారని కితాబిచ్చారు. వేడుకల నిర్వహణలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయం వహించారని, ఫలితంగా ఇంత పెద్ద కార్యక్రమాన్ని విజయవంతం చేయగలిగామని పేర్కొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవం

# భారత్‌కు లభించిన గొప్ప గౌరవం

(మొదటి పేజీ తరువాయి)

భారతీయ సనాతన ధర్మం యొక్క విశిష్టతను యోగా ద్వారా విశ్వవ్యాపితం చేసిన దార్శనికులు ప్రధాని నరేంద్ర మోదీ అని పవన్ కళ్యాణ్ కొనియాడారు. యోగా సాధకులు ఎంతటి దృఢచిత్తాన్ని కలిగి ఉంటారో, ఒత్తిడిని జయించి సంకల్ప సాధకులుగా ఎలా నిలబడతారో చెప్పడానికి ప్రధాని మోదీయే నిలువెత్తు ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం యావత్ భారత ప్రజలకు, భారతీయులందరికీ దక్కిన గౌరవంగా ఆయన అభివర్ణించారు. 2014లో ఐక్యరాజ్యసమితిలో ప్రధాని మోదీ యోగా దినోత్సవంపై తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు, దాదాపు 177 దేశాలు మద్దతు పలికాయని పవన్ కళ్యాణ్ గుర్తుచేశారు. అంతర్జాతీయంగా ఇంతటి మద్దతు కూడగట్టడం వల్లే 2015 నుంచి యోగా దినోత్సవం అధికారికంగా ప్రారంభమైందని తెలిపారు. ఈ ఏడాది విశాఖపట్నం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలకు వేదిక కావడం సంతోషకరమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితో ఈ కార్యక్రమం ప్రపంచ రికార్డుకు వేదికగా నిలిచిందని పవన్ కళ్యాణ్ ప్రశంసించారు. "వన్ ఎర్త్, వన్ హెల్త్" అనే థీమ్‌ను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్, ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. యోగా గొప్పదనాన్ని ఋగ్వేదంలోనే మన మహానుభావులు తెలియజేశారని, దానిని ప్రపంచానికి చాటిచెప్పిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

## సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ గవర్నర్, కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, "యోగాను భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తెచ్చిన దార్శనిక ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. ఆయన ఐక్యరాజ్యసమితి ద్వారా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రారంభించి, యోగాను ప్రపంచ ఆరోగ్య ఉద్యమంగా మార్చారు," అని కొనియాడారు. నేడు 175కు పైగా దేశాల్లో, 12 లక్షల ప్రదేశాల్లో 10 కోట్లకు పైగా ప్రజలు యోగా దినోత్సవంలో పాల్గొంటున్నారని తెలిపారు. జాతీయత, ప్రాంతం, మతం, భాషలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాను స్వీకరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. యోగా వల్ల శరీరం, మనసు, ఆత్మల కలయిక జరుగుతుందని, ఇది శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, రోగనిరోధక శక్తి పెంపు, ఆత్మవిశ్వాసం, స్వీయ ఆవిష్కరణ, మానసిక ప్రశాంతత, అంతర్గత శాంతి, సంపూర్ణ శ్రేయస్సుకు దోహదపడుతుందని వివరించారు. దీని ఫలితంగా హింస తగ్గి శాంతి నెలకొంటుందని అభిప్రాయపడ్డారు. కృత్రిమ మేధ (ఏఐ)తో సహా సాంకేతిక పరిజ్ఞానం యోగాను మరింత అందుబాటులోకి తెచ్చిందని చంద్రబాబు తెలిపారు. ప్రధాని మోదీ స్ఫూర్తితో రాష్ట్రంలో నెల రోజుల పాటు యోగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించామని, ఇందులో భాగంగా 1.44 లక్షల మంది యోగా శిక్షకులకు శిక్షణ ఇచ్చి, 1.4 లక్షల ప్రదేశాలలో 2.17 కోట్ల మందికి పైగా భాగస్వాములను నమోదు చేశామని సీఎం వివరించారు. ఒక్క విశాఖపట్నంలోనే నగరం నుంచి భోగాపురం వరకు 28 కిలోమీటర్ల మేర 3 లక్షల మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని, మొత్తం 1.7 కోట్ల సర్టిఫికేట్లు జారీ చేశామని వెల్లడించారు. నిన్న 22,122 మంది గిరిజన విద్యార్థులు ఏకకాలంలో సూర్యనమస్కారాలు చేసి గిన్నిస్ రికార్డు సాధించడం గర్వకారణమని, వారికి అభినందనలు తెలిపారు. యోగాలోని వివిధ అంశాలపై ప్రపంచవ్యాప్త పోటీలు ప్రారంభమయ్యాయని, సెప్టెంబరులో యోగా సూపర్ లీగ్ ప్రారంభం కానుండటం సంతోషకరమని అన్నారు. ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు, చివరికి ఒలింపిక్ క్రీడలలో యోగాను చేర్చడానికి కృషి చేయాలని ప్రధానమంత్రిని కోరారు. "ఏదైనా చరిత్ర సృష్టించాలన్నా, రికార్డును బద్దలు కొట్టాలన్నా అది నరేంద్ర మోదీజీ వల్లే సాధ్యం, అందుకే నేను ఆయనను అభ్యర్థిస్తున్నాను," అని చంద్రబాబు అన్నారు. గత పదేళ్లుగా ప్రధాని మోదీ యోగాను ప్రోత్సహించడం వల్లే ఇది ప్రజా ఉద్యమంగా మారిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ కోసం రోజుకు ఒక గంట యోగాకు కేటాయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "యువత యోగాను కేవలం వ్యాయామంగా కాకుండా, వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి డిజిటల్ ప్రపంచంలో ఏకాగ్రత, క్రమశిక్షణ, సృజనాత్మకతను పెంచే శక్తివంతమైన సాధనంగా స్వీకరించాలి. నిరంతర సాధనతో మీ జీవితంలో అద్భుతాలు చూడగలుగుతారు," అని యువతకు పిలుపునిచ్చారు. ఇది అంతిమంగా సంతోషకరమైన సమాజానికి దారితీస్తుందని, "ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రూపొందించిన 'ఆంధ్రప్రదేశ్ విజన్ 2047', 'వికసిత్ భారత్'లో ఇది కూడా ఒక ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ యోగా, ప్రకృతి వైద్యం, హరిత ఇంధనం, స్వచ్ఛభారత్, ప్రకృతి వ్యవసాయం వంటివాటిని పునరుజ్జీవింపజేశారని, ఆయన దార్శనికత కేవలం ఆరోగ్యకరమైన ప్రపంచ సమాజం కోసమే కాకుండా, ఆరోగ్యకరమైన భూగ్రహం కోసం కూడా అని చంద్రబాబు ప్రశంసించారు. "ఒకే భూమి, ఒకే ఆరోగ్యం" స్ఫూర్తిని బలోపేతం చేయడానికి కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతి, సంతోషం కోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని అన్నారు.

# ఏలూరు జిల్లాలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం

**ఏలూరు, జూన్,21 :** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మాసోత్సవాలను పురస్కరించుకొని శనివారం ఏలూరు సర్ సి ఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ప్రధాన వేదిక గా నిర్వహిస్తున్న యోగా కార్య క్రమంనకు ముఖ్య అతిథులు గా విచ్చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జడ్పీ చైర్మన్ ఘంట పద్మశ్రీ, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు విచ్చేయగా..వీరితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డి ఆర్ ఓ వి.విశ్వేశ్వర రావు, ఇడా చైర్మన్ పెద్దిబోయిన వాణి శివప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం లో జరుగు తున్న యోగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గౌ. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గౌ.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్లు యోగా విశిష్టత, దైనందిక జీవితం లో యోగా ప్రాముఖ్యత సంబంధిత అంశాలపై చేసిన ప్రసంగాలను వర్చువల్ విధానం లో జిల్లా కలెక్టర్,జడ్పీ చైర్మన్ ,ఏలూరు శాసన సభ్యులు, దెందులూరు ఎమ్మెల్యే,మేయర్, జెసి తదితరులు తిలకించారు. అనంతరం యోగా గురువులు యోగా విశిష్టతను వివరిస్తూ.. యోగాసనాల ప్రాముఖ్యతను వివరిస్తూ యోగాను నేర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసినసాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు,పెద్ద ఎత్తున విద్యార్థిని, విద్యార్థులు మహిళలు, యువత,వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ మే, 21వ తేదీ నుండి జూన్, 21 వరకు జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు విజవంతంగా నిర్వహించుకున్నామన్నారు. ఇలాంటి మహత్తరమైన యోగా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన వారందరినీ కలెక్టర్ అభినందించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 5,617 ప్రాంతాలలో యోగా అభ్యాసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా లో ప్రధాన వేదికగా ఏలూరు సి ఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించుకున్నామన్నారు. దీంతోపాటు ఏలూరు నగరంలోని ఇండోర్ స్టేడియం ,అల్లూరి సీతారామరాజు స్టేడియం లల్లో నిర్వహించిన యోగా కార్యక్రమాలకు మంచి స్పందన లభించిందన్నారు. ఈ యోగా మాసోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో యోగా కార్యక్రమాల నిర్వహించుకున్నామన్నారు. జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో 9 లక్షల 59 వేల 635 మంది రిజిస్టర్ చేసుకున్నారన్నారు. వారందరినీ ఈ సందర్భంగా అభినందిస్తున్నామన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అందరి జీవన విధానంలో యోగా ఒక భాగం కావాలన్నారు. నేడు ప్రపంచానికి యోగా ఒక మార్గదర్శక శక్తిగా మారిందన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో నెలరోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు. ఈ రోజు గిన్నిస్ బుక్ రికార్డ్ నెలకొల్పడంలో ముఖ్యమంత్రి అంకితభావానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్లకు పైగా యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారన్నారు. యోగా కార్యక్రమం ద్వారా మరోసారి ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచానికి ముఖ్యమంత్రి చాటిచెప్పారన్నారు. యోగా మూలంగా క్రమశిక్షణ నెలకొంటుందన్నారు. నెలరోజులపాటు నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములైన ఏలూరు ప్రజలకు జిల్లా యంత్రాంగానికి ఎమ్మెల్యే చంటి అభినందనలు తెలుపుతూ ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేసి ఈ కార్యక్రమాలను విజయవంతం చేసారని అభినందించారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పిలుపు మేరకు రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలను అనుసరించి నెలరోజులపాటు రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ఒక ఉద్యమంగా యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించుకున్నామన్నారు. ఇది ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. యోగా ద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతీ ఒక్కరిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డా.ప్రసాదరావు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, మునిసిపల్ కమీషనర్ భానుప్రతాప్, డీఈ ఓ వెంకటలక్ష్మమ్మ, సర్వశిక్షా అభియాన్ ఏ పి సి పంకజ్ కుమార్, ఆర్.ఎం.ఆర్., మేతర అజయ్, ఆయుష్ శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మి

# నారా లోకేష్‌కు అందివచ్చిన సువర్ణావకాశం?




అమరావతి : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. అరుదైన ఘనతను సాధించింది. ఓ సరికొత్త రికార్డును నెలకొల్పింది.విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమానికి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తింపు లభించింది. ఈ తెల్లవారు జామున విశాఖ ఆర్ కే బీచ్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మూడు లక్షల మందికి పైగా పాల్గొన్నారు. ఓ యోగా కార్యక్రమంలో ఇంతమంది పాల్గొనడం ఓ రికార్డు.గతంలో గుజరాత్ లోని సూరత్ లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో 1,47,952 మంది పాల్గొన్నారు. ఇప్పుడు దీనికి రెట్టింపు సంఖ్యలో ప్రజలను సమీకరించుకోగలిగింది చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వం. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున జనాన్ని రప్పించుకోగలిగింది. కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ దీనికి హాజరయ్యారు. మంత్రి వంగలపూడి అనిత (హోం), వై సత్యకుమార్ (వైద్య-ఆరోగ్యం).. సహా పలువురు మంత్రులు ఇందులో పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర అధికారులు, లక్షలాదిమందితో విశాఖనగరం సందడిగా మారింది.ఈ కార్యక్రమాన్ని మంత్రి నారా లోకేష్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. దగ్గరుండి పర్యవేక్షించారు. జనసమీకరణ మొదలుకుని విశాఖపట్నంలో ఏర్పాట్ల వరకూ అన్ని అంశాలపైనా ప్రత్యేకంగా దృష్టి సారించారు. దీన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్రనో పోషించారు.యోగా పట్ల రాష్ట్ర ప్రజల్లో సమగ్ర అవగాహన, చైతన్యాన్ని కలిగించడంతో పాటు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డును బద్దలు కొట్టడం అనే లక్ష్యాలను నారా లోకేష్ అందుకోగలిగారు. గిన్నిస్ బుక్ రికార్డును అందుకోవడంతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మెప్పును కూడా పొందగలిగారాయన. మోదీ తన ప్రసంగంలో నారా లోకేష్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడాన్ని దీనికి నిదర్శనంగా తీసుకోవచ్చు.యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మంత్రి నారా లోకేష్ చాలా కృషి చేశారని మోదీ ప్రశంసించారు. యోగాను ఒక సామాజిక ఉత్సవంలా ఎలా నిర్వహించాలి, సమాజంలోని అన్ని వర్గాలను అందులో ఎలా భాగస్వాములను చేయాలి, వీటన్నిటిపైనా గడచిన నెలన్నర రోజులుగా శ్రమించి చేసి చూపించారని కితాబిచ్చారు.ఇటువంటి ఒక సామాజిక కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించడానికి దేశ ప్రజలందరికీ ఈ కార్యక్రమాన్ని ఒక నమూనాగా నారా లోకేష్ నిలిపారు మోదీ పేర్కొన్నారు. యోగాంధ్రపై అన్నివర్గాల్లో నారా లోకేష్ చైతన్యం కల్పించారని, యోగాంధ్ర కార్యక్రమంపై విజయవంతం చేయడానికి ఎంతగానో కృషి చేశారని అన్నారు.

# కడపలో అనూహ్య పరిణామాలు - పదవీ గండం..!




అమరావతి : కడప రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. కడప ఎమ్మెల్యే మాధవీ రెడ్డి - మేయర్ సురేశ్ మధ్య కార్పోరేషన్ వేదికగా కొంత కాలంగా రాజకీయం నువ్వా నేనా అన్నట్లుగా సాగుతోంది. తాజాగా మరో రచ్చ చోటు చేసుకుంది. జనరల్ బాడీ మీటింగ్ వేదికగా కుర్చీలాట మరోసారి రచ్చ రాజేసింది. ఇదే సమయంలో సాంకేతికత అంశం తెర మీదకు వచ్చింది. ఇది అమలు చేస్తే కార్పోరేషన్ పాలక వర్గానికి పదవీ గండం ముప్పు పొంచి ఉంది. దీంతో, ఇప్పుడు మేయర్ ఏం చేయబోతున్నారు.. కడప కేంద్రంగా రాజకీయం ఎలాంటి టర్న్ తీసుకుంటుందనేది కీలకంగా మారుతోంది.కడప నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో మరోసారి వివాదం చోటు చేసుకుంది. సర్వసభ్య సమావేశం కోసం అధికారులు సమావేశ మందిరంలో అన్ని ఏర్పాట్లు చేశారు. మేయర్, కమిషనర్ తోపాటు కడప, కమలాపురం ఎమ్మెల్యేలకు కుర్చీలు ఏర్పాటు చేశారు. కాగా, మేయర్ సురేశ్ బాబు సమావేశ మందిరంలో కాకుండా తన ఛాంబర్‌లోనే సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వైసీపీ సభ్యు లు కూడా సమావేశ మందిరానికి రాకుండా మేయర్ ఛాంబర్‌లోనే సమావేశమయ్యారు. దీంతో, తనకు తెలియకుండా సమావేశ మందిరంలో ఏర్పాట్లు ఎందుకు చేశారంటూ అధికారులు, సిబ్బందిపై మేయర్ సురేశ్?బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశం తన ఛాంబర్‌లోనే నిర్వహించాలని కమిషనర్‌కు ముందుగానే లేఖ రాసినట్లు మేయర్ తెలిపారు.కాగా, మేయర్ సురేశ్?బాబు ఛాంబర్‌కు అధికారులు నోటీసులు అంటించారు. ఈ నెల 13న ఇచ్చిన నోటీసు ప్రకారం కౌన్సిల్ హాల్‌లోనే సమావేశానికి ఏర్పాటు చేశామని అందులో పేర్కొన్నారు. కోరం సభ్యులు లేనందున ఈ సమావేశాన్ని వాయిదా వేసినట్లు పరిగణించాలని స్పష్టం చేశారు. ఇదే సమయంలో సాంకేతిక అంశం తెర మీదకు వచ్చింది. కార్పోరేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించి ఈ నెల 22వ తేదీ నాటికి ఆరు నెలలు పూర్తవుతుంది. నిబంధనల ప్రకారం ఆరు నెలల్లోగా సమావేశం నిర్వహించకపోతే మేయర్ తో పాటుగా కార్పోరేటర్లు పదవులు కోల్పోతారు. శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసినా.. కోరం లేని కారణంగా జరగనట్లు అధికారులు స్పష్టం చేయటంతో ఇప్పుడు పదవీ గండం అంశం తెర మీదకు వచ్చింది. ఇక, ఇప్పుడు సమావేశానికి సమయం లేకపోవటంతో.. కడప కార్పోరేషన్ భవితవ్యం ఏంటనేది ఉత్కంఠగా మారుతోంది.

# ఆయేషా మీరా హత్య కేసులో ముగిసిన సీబీఐ దర్యాప్తు





అమరావతి : 18 ఏళ్ల క్రితం దారుణ హత్యకు గురైన ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు రీ ఓపెన్ చేసి దర్యాప్తు ప్రారంభించిన సీబీఐ హైకోర్టుకు తన తుది నివేదికను సీల్డ్ కవర్ లో అందజేసింది. దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఈ ఘటనలో సీబీఐ అందజేసిన నివేదికపై సర్వత్రా ఉత్కంఠత నెలకొంది.
2007 డిసెంబర్ 27న బీ.ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య
ఆయేషా మీరా హత్య జరిగిన 2007 నాటి నుంచి ఈ కేసు అనేక మలుపులు తిరిగింది. 2007 డిసెంబర్ 27న విజయవాడ దగ్గర ఇబ్రహీంపట్నంలోని శ్రీ దుర్గ లేడీస్ హాస్టల్‌లో17 ఏళ్ల బీ.ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా దారుణంగా అత్యాచారం, హత్యకు గురైంది. ప్రారంభంలో స్థానిక పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేసి, 2008లో పిడతల సత్యం బాబు అనే వ్యక్తిని అరెస్టు చేశారు. 2010లో విజయవాడ మహిళా కోర్టు అతన్ని అత్యాచారం, హత్య ఆరోపణలతో 10 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. అయితే ఆ తీర్పును సవాల్? చేస్తూ సత్యంబాబు 2010 అక్టోబర్‌లో హైకోర్టులో అప్పీల్ దాఖలు చేశారు. దానిపై విచారణ జరిపిన హైకోర్టు%ా% 2017లో సత్యంబాబును నిర్దోషిగా ప్రకటించి, పోలీసు దర్యాప్తులో లోపాలను ఎండగట్టింది. దీంతో ఆయేషా తల్లిదండ్రులు న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించారు. 2018లో హైకోర్టు ఈ కేసును రీ ఓపెన్ చేసి సీబీఐకి అప్పగించింది. అలాగే, 2014లో కేసు రికార్డులు నాశనం చేయబడ్డాయని తెలిసి, దానిపై మరో కేసు నమోదు చేయాలని ఆదేశించింది.
2019లో ఆయేషా మృతదేహాన్ని తవ్వి రీ-పోస్ట్‌మార్టం సీబీఐ 2019లో ఆయేషా మృతదేహాన్ని తవ్వి రీ-పోస్ట్‌మార్టం చేసింది. ఫోరెన్సిక్ నిపుణులు తలపై గాయాలను నిర్ధారించి, 2020లో ఒక నివేదికను సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు ఇచ్చారు. 2023లో సీబీఐ ఆయేషా కుటుంబ స్నేహితుడు పుసపటి కృష్ణ ప్రసాద్, నాటి నందిగామ డీఎస్పీ ఎం. శ్రీనివాసులతో సహా పలువురిని విచారించింది. ఈ ఏడేళ్లలో మొత్తం 266 మందిని విచారించింది. ఈ కేసులో రాజకీయ ఒత్తిళ్లు, ఆధారాలు నాశనం కావడం, దర్యాప్తులో జాప్యం లాంటి సమస్యల వంటి పరిణామాల అనంతరం సీబీఐ తన తుది నివేదికను సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు సమర్పించగా.. కోర్టు ఈ కేసు విచారణను జూన్ 26కు వాయిదా వేసింది. ఈ కేసు గత 18 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎంతో చర్చనీయాంశంగా మారింది. ఆయేషా తల్లి షమ్షాద్ బేగం, తండ్రి ఇక్బాల్ బాషా ఈ కేసులో న్యాయం కోసం 18 ఏళ్లుగా నిరంతరం పోరాడుతున్నారు. తమ బిడ్డను ఎవరు చంపారో తేల్చి శిక్ష పడేలా చేసేందుకు 18 ఏళ్లుగా ఎదురు చూస్తున్నామని అయేషామీరా తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. సేకరించిన ఆధారాల ప్రకారం అయేషామీరా ఎలా చనిపోయిందనేది నిర్ధరించే అవకాశాలున్నాయి.

# గేట్లు ఎత్తివేత- శ్రీశైలానికి భారీ వరద



అమరావతి : కర్ణాటక సహా ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురుస్తోన్న భారీ వర్షాల వల్ల కృష్ణానది జలకళను సంతరించుకుంది. వరదనీటితో పోటెత్తుతోంది. భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఫలితంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని ఇందిరా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నిండుకుండలా మారింది. గరిష్ఠస్థాయి నీటిమట్టాన్ని అందుకుంది.దీనితో 10 గేట్లను ఎత్తివేశారు అధికారులు. వరద నీటిని దిగువకు వదులుతున్నారు. దీని ప్రభావం నంద్యాల జిల్లా శ్రీశైలం రిజర్వాయర్ పై భారీగా పడుతోంది. శ్రీశైలం వైపు కృష్ణమ్మ పరుగులు పెడుతోంది. ఈ భారీ రిజర్వాయర్ నీటిమట్టం క్రమంగా పెరుగుతూ వస్తోంది.మహారాష్ట్ర, కర్ణాటకల్లో కొద్దిరోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తోన్న విషయం తెలిసిందే. దీని ప్రభావంతో అటు గోదావరి, ఇటు కృష్ణానదికి వరద పోటుకు గురయ్యాయి. భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. కృష్ణా ఉపనదులు ఘటప్రభ, మలప్రభ, భీమా, తుంగ, భద్ర సైతం పొంగిపొర్లుతున్నాయి.కర్ణాటకలోని ఉత్తర కన్నడ, బెళగావి, హావేరి, విజయపురా, బాగల్‌కోటె, కలబురగి, బళ్లారి.. వంటి జిల్లాల్లో అతి భారీగా వర్షాలు కురిశాయి. ఆయా ప్రాంతాలన్నీ కూడా కృష్ణా బేసిన్ పరిధిలోకి వచ్చేవే. అటు మహారాష్ట్రలోనూ కృష్ణా ఎగువ పరీవాహక ప్రాంతాల్లో ఏకధాటిగా వర్షాలు పడుతున్నాయి.ఫలితంగా కృష్ణానది ఉరకలేస్తోంది. కర్ణాటకలో దీనిపై నిర్మించిన ప్రాజెక్టులన్నీ నిండిపోయాయి. ఆలమట్టి, నారాయణ్‌పూర్ ప్రాజెక్టులు గరిష్ఠ నీటి మట్టానికి చేరుకున్నాయి. దీనితో కొద్ది రోజుల కిందటే వాటి గేట్లను ఎత్తివేశారు కర్ణాటక జలవనరుల అధికారులు. లక్షకు పైగా క్యూసెక్కుల నీటిని దిగువకు వదులు తున్నారు.దీని ప్రభావం తెలంగాణపై పడింది. జూరాల ప్రాజెక్టుకు భారీగా వరదనీరు చేరుకుంటోంది. శుక్రవారం జూరాల ప్రాజెక్టు 10 గేట్లు ఎత్తి దిగువకు 58,722 క్యూసెక్కు నీటిని విడుదల చేస్తోన్నారు. అల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి జూరాలకు 84,000 క్యూసెక్కుల వదర నీరు వచ్చి చేరుతున్నది.జూరాలకు వరద కొనసాగుతుండగా విద్యుత్ ఉత్పత్తికి 31,852 క్యూసెక్కులు, భీమా ఫేజ్ 1కు 650, కోయిల్‌సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ కు 315, కుడి కాల్వకు 340 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఇన్‌ఫ్లో 84,000 క్యూసెక్కులు ఉండగా మొత్తం అవుట్ ఫ్లో 91,944గా నమోదైంది. జూరాల పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 7,681 టీఎంసీల నీరు నిలువ ఉన్నది.ఈ వరద ప్రవాహం శ్రీశైలం రిజర్వాయర్ కు వచ్చి చేరుతోంది. క్రమంగా నిండుతోందీ డ్యామ్. గరిష్ఠ స్థాయి నీటి మట్టానికి చేరువ అవుతోంది. ఇదే ప్రవాహం ఇంకొన్ని రోజుల పాటు కొనసాగితే.. రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండిపోతుందని జల వనరుల మంత్రిత్వ శాఖ అధికారులు అంచనావేశారు.

# 99 పైసలకే విశాఖలో ఎకరం భూమి..రూ.1,582 కోట్లతో ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేయనున్న కాగ్నిజెంట్







అమరావతి :ఏపీని అభివృద్ధి పథంలో నడిపే దిశలో కూటమి సర్కారు దూసుకుపోతోంది. ఈ క్రమంలోనే పెట్టుబడులను విపరీతంగా ఆకర్షించేందుకు చంద్రబాబు ప్రభుత్వం రెడీ అయింది. ఈ నేపథ్యంలోనే విశాఖపట్నంను ఐటీ హబ్ చేయడంలో భాగంగా మరో కీలక ముందడుగు వేసింది. గ్లోబల్ వైడ్ గా ఐటీ రంగంలో దూసుకుపోతున్న కాగ్నిజెంట్ విశాఖలో తన క్యాంపస్ ప్రారంభించబోతోంది. ఈ మేరకు అధికారికంగా కంపెనీ వెల్లడించినట్లు తెలుస్తోంది. విశాఖలో కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటయితే పెట్టుబడుల వెల్లువ కొనసాగుతుందని. యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.రూ. 1,582 కోట్ల పెట్టుబడితో విశాఖలో ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు కాగ్నిజెంట్ టెక్ సొల్యూషన్స్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ తో కాగ్నిజెంట్ కంపెనీ ప్రతినిధులు సమావేశమై తమ ప్రణాళికలను వివరించారు. ఈ సంస్థ విశాఖలో ఏర్పాటుతో దాదాపు 8000 ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఇక ఈ కంపెనీకి ఎకరా భూమిని కేవలం 99 పైసలకే కేటాయిస్తూ చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పెట్టుబడి ద్వారా 8 ఏళ్లలో 8000 ఉద్యోగాలను వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.విశాఖలో క్యాంపస్ ఏర్పాటు చేయాలంటే.. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ కింద కాపుల ఉప్పాడ వద్ద 21.31 ఎకరాల భూమిని కావాలని కాగ్నిజెంట్ ఏపీ ప్రభుత్వాన్ని కోరింది. పరిశ్రమల ప్రోత్సాహంలో భాగంగా ప్రభుత్వం దీనికి సూత్రప్రాయంగా అంగీకారం తెలపడంతో కాగ్నిజెంట్ ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ. 1,582 కోట్ల రూపాయల భారీ పెట్టుబడి పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేసింది.ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన ఐటీ క్యాంపస్‌ను నిర్మించి, కార్యకలాపాలు సాగించడానికి సిద్ధంగా ఉన్నామని కాగ్నిజెంట్ ప్రతినిధులు మంత్రికి తెలియజేశారు. 2029 మార్చి నాటికి వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించడానికి కాగ్నిజెంట్ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. కాగా కొన్ని నెలల కిందట దావోస్ పర్యటన సమయంలో మంత్రి లోకేష్ కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ భేటీ అయి విశాఖలో క్యాంపస్ ఏర్పాటు చేయాలని కోరిన సంగతి విదితమే.విశాఖపట్నంలో కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటు ద్వారా ఏపీని ఐటీ హబ్‌గా మార్చాలని భావిస్తున్న కూటమి ప్రభుత్వానికి ఇది పెద్ద విజయంగా భావిస్తున్నారు.అయితే ఇదే సమయంలో విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. కొన్ని నెలల కిందట ఇదే విశాఖలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థ ఏర్పాటుకు అవసరమైన భూములను రూపాయికే ఏపీ సర్కార్ కేటాయించటం సర్వత్రా చర్చకు దారితీసింది. విశాఖలో ఏర్పాటు చేయబోయే కేంద్రంలో టీసీఎస్ రూ. 1,370 కోట్లు పెట్టుబడితో క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా 12 వేల నుంచి 15వేల మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. తాజాగా ఇప్పుడు మరో టెక్ దిగ్గజం కాగ్నిజెంట్ కి కూడా రూపాయికే ఎకరం భూమి ఇవ్వడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.

# Recognising Climate Refugees on World Refugee Day

India is already seeing millions displaced by floods, droughts, cyclones, and desertification. Yet, these climate refugees remain legally unrecognised and politically ignored. It's time the nation confronts this growing humanitarian crisisAs the global community marks World Refugee Day on June 20, it is appropriate to contemplate the challenges endured by millions forced to leave their homes due to conflict, violence, or persecution. Nevertheless, there exists another urgent crisis that often remains unnoticed — the increasing number of people displaced not by war, but by the harsh realities of climate change. These individuals, known as climate refugees, remain outside the purview of international refugee law; however, their numbers are escalating at an alarming rate. For a nation like India, which is acutely vulnerable to climate-induced disasters, acknowledging and addressing this issue is both a moral obligation and a crucial aspect of policy formulation.Climate refugees are those compelled to migrate due to environmental changes, such as rising sea levels, severe flooding, prolonged droughts, cyclones, and desertification. However, within the current international legal framework, particularly the 1951 UN Refugee Convention, these individuals are not officially recognised as refugees. The Convention primarily addresses those fleeing persecution based on race, religion, nationality, political beliefs, or membership in a particular social group. Consequently, those displaced by climate events find themselves in a legally uncertain position. Since the majority of them migrateinternally rather than crossing international borders, they do not qualify for traditional refugee protection, complicating efforts to support them.Globally, the extent of displacement caused by climate change is already staggering. According to the Internal Displacement Monitoring Centre, approximately 14 million people in India were displaced due to extreme weather events in 2020 alone. Between 2015 and 2024, over 32 million individuals in India were compelled to move due to disasters, making the country one of the top three nations most affected by climate-induced displacement, alongside China and the Philippines. The World Bank estimates that by 2050, up to 143 million people in Sub-Saharan Africa, South Asia, and Latin America could become internal climate migrants, with India projected to represent a significant portion of this figure due to its large and climate-sensitive population.A notable case that gained global attention involved Ioane Teitiota from Kiribati, a Pacific island nation facing the threat of rising sea levels. Teitiota sought asylum in New Zealand, claiming that environmental degradation endangered his life. Although his initial application was denied, the UN Human Rights Committee subsequently ruled that Governments should refrain from returning individuals to nations where climate change poses a risk to their right to life. While this ruling lacks legal enforceability, it has set an important precedent and underscored the urgent need for a broader interpretation of refugee protections relating to climate change.India's vulnerability to climate change is intricately linked to its geography, socio-economic conditions, and reliance on industries vulnerable to climate impacts, such as agriculture, fisheries, and forestry. Areas like Odisha and West Bengal are addressing the threats posed by rising sea levels and saltwater intrusion, complicating agricultural and fishing activities. In the Himalayan region and Northeast, unpredictable rainfall, glacial melting, and frequent flash floods are compelling people to leave their residences in search of safer livelihoods.Ongoing droughts in Maharashtra and Gujarat are driving rural families toward urban areas, where they often end up in overcrowded slums lacking access to essential services. Annual floods in Bihar, Uttarakhand, and Assam displace thousands and cause significant damage to homes and infrastructure. Likewise, in coastal regions like Kerala and Tamil Nadu, displacements resulting from cyclones are becoming increasingly common. In Rajasthan and certain regions of Madhya Pradesh, advancing desertification is rendering extensive areas increasingly uninhabitable.Despite these realities, India does not yet have a specific legal or policy framework to tackle displacement triggered by climate change. Although the 2008 National Action Plan on Climate Change presents strategies for sustainable development, it does not directly address the issue of human mobility. The National Disaster Management Authority (NDMA) includes displacement as part of its disaster response strategies; however, there is a deficiency in actionable plans, financial support, and sustainable rehabilitation methods. In 2022, a private member's bill — the Climate Migrants (Protection and Rehabilitation) Bill was introduced in Parliament. This bill sought to create a framework for the identification, protection, and rehabilitation of those impacted by climate change, but unfortunately failed to gain traction and lapsed without further debate.The lack of legislative progress highlights the minimal political focus on this critical issue. India needs to act promptly and with determination. Primarily, it is crucial to establish a comprehensive national policy framework that specifically addresses migration caused by climate factors. A well-defined policy would clarify responsibilities, identify populations at risk, and lay the groundwork for institutional support and resettlement. In the absence of legal recognition, climate migrants remain unacknowledged, making them susceptible to exploitation, discrimination, and neglect. Moreover, enhancing local and regional adaptation efforts is vital to mitigate forced migration. Focused investments in climate-resilient infrastructure, sustainable job opportunities, and early warning systems are essential for at-risk communities. By strengthening local resilience, the necessity for migration can be reduced while ensuring that urban and peri-urban areas accommodating climate migrants are adequately equipped with housing, sanitation, healthcare, and strategies for disaster risk reduction.Lastly, India ought to establish a dedicated fund for climate refugees and displaced individuals. Unlike traditional disaster relief funds that focus on immediate responses, this fund should promote long-term rehabilitation, skill development, social integration, and infrastructure improvements in resettlement areas. Collaborations between the public and private sectors, international technical support, and contributions from global climate funds could greatly assist in realising this initiative. The global community has started to acknowledge the urgent threat posed by climate-driven migration; however, the responses undertaken remain fragmented and insufficient.Reports from the Intergovernmental Panel on Climate Change (IPCC) have consistently emphasised South Asia



as one of the regions most vulnerable to climate change. The repercussions for India will encompass not just environmental concerns, but also economic, social, and political challenges, as climate-induced displacement could strain urban infrastructure, exacerbate inequality, and heighten tensions in already fragile areas.World Refugee Day, with this year's theme of "Solidarity with Refugees," serves as an important reminder of our collective responsibility to help those who have been forced to leave their homes, communities, and sources of livelihood. Although the historical emphasis has been on individuals fleeing from conflict and persecution, it is crucial that we now expand our compassion and recognition to include those displaced by climate change. Climate refugees are not merely victims; they are resilient individuals facing the consequences of a crisis they did not create. As the impacts of climate change intensify, India must take the initiative. It is essential to widen the national dialogue on displacement to specifically acknowledge climate refugees and ensure that our policies, legal frameworks, and institutions adapt to address this emerging humanitarian issue. By taking these steps, India can turn solidarity into meaningful action, demonstrating leadership in response to one of the most urgent global challenges of our time. Protecting the rights and dignity of individuals affected by climate change is not only a moral obligation but also a reflection of our shared humanity.

# Coexistence must prevail over conflict

Whether acknowledged or ignored, interdependence lies at the heart of existence; life thrives not in isolation, but in interconnectedness. Yet, history is rife with conflict — a result of ego, domination, and the failure to honour this fundamental truth Whether one accepts it or not, one needs each other. Interdependency is the essence of life. The sooner one realises this, the more effective one's range is. Goodwill for each other is needed not just for the other person but for oneself.Life itself begins with interdependency when the infant needs the mother and then the father, not only to feed oneself but also to be free from disease, ill health, and more. As one changes because of changes in age, life, and status, the nature of interdependency changes, but dependencies continue. In such a scenario, the scope for arrogance and self-adulation can have little or no space.It is unrealistic and impractical. Humility, therefore, becomes the key. Humility is only partly modesty. Essentially, it is a realisation of interdependency that is a hallmark of maturity. This is the core of the existence of living creatures, living beings. Many schools of philosophy across the world have expounded on this.This approach is true for all living entities and not just human beings. It applies to non-living entities too. Water needs land, and land needs water. Together, they give life to living entities of plants, trees, and more, which in turn bear fruit for living beings. Clearly, interdependence is the key. Together with interdependency is a sense of the requirement of modesty, proportion, and respect for the other entity's needs. Unfortunately, this simple truth is not recognised sufficiently in operation, and some entities destroy another entity's existence in the interest of so-called self-preservation. A reaction can and does set in. This is a dilemma that is yet to be resolved. Empathy may provide a route to it.Therefore, one of the crucial questions of life is: where does interdependency recede, and the dominant takeover to establish their hegemony? Attempts at hegemony can and do meet with a reaction sooner or later. This is the origin of war and the struggle for dominance takes on a violent shape. It is not surprising, therefore, that the story of different parts of the planet is dotted with anecdotes of wars, violence, and worse. If the theory of inter-dependencies is so obvious — which indeed it is — why does it escape attention? Philosophers have dilated upon this from the hoary past in Asia to the more recent past from the Renaissance onwards in the West.The Chinese, the Indian, and subsequently the European thinkers have done their bit to plough the theme of inter-dependency, but no one has been able to convert this into practical terms for everyone's welfare and everyone's growth. There is a Sanskrit dictum to the effect 'Sarve bhavantu sukhinah; sarve bhavantu niramaya' (freely translated, it means: May all become satiated, may all become without attachment).This too has often remained a dis-



tant ideal, and people do get attached, and people do identify with things material and otherwise. 'This is mine and that is thine' is a driving philosophy.This has the roots of much conflict at many levels. This includes, as explained, conflict at an interpersonal level, group level, and at a larger social level, leading to wars and more.Many people talk of wars and conflicts as not helping in solving problems, but they still indulge in wars or conflicts and worse. The tendency for domination overtakes the feeling of co-existence. To possess more than one's share becomes a need for many. The pursuit of this need overtakes the pursuit of co-existence. The feeling and the realisation that whether one likes it or not, one needs each other, becomes a distant dream.This planet is divided into races, colours, religions, and other distinctive categories. These constitute groups and periodically one or the other tries to dominate. It may not be fantasy to say that the history of this planet is also the history of wars.Since time immemorial, groups have coalesced with weaponry and more to dominate other groups.Dominating other groups has also become the route to access to resources and, therefore, greater physical comfort and material prosperity.The matter does not stop there. Access to more resources leads to a desire for even more: not just resources but also comforts. This is then converted into more luxurious living, more luxurious housing, palaces, and luxury haunts.Perhaps reversing this is a time-consuming and foundational effort. Many saints and philosophers have tried to do so by talking about peace, goodwill, and more. That movement is equally strong, and the names of many philosophers, thinkers, and enunciators come to mind.The names of Buddha, Confucius, Moses, and others are but a few among literally dozens and hundreds of leading thinkers who would have preached the route and practice of peace and mutual goodwill. Thus, it is the interdependency and conflict that seem to run on parallel lines. Sometimes one seems to have the upper hand; sometimes the other.Be that as it may, the history of the planet runs between co-existence and conflict. It is for the sake of the sanity of the species and the race that one must support the forces of coexistence and interdependence. This alone will bring to the fore and perpetuate the achievements of the race which dominates this planet. Being 'human' is perhaps the biggest achievement of it all.

# Mainstreaming Climate Resilience and Disaster Management

Recent incidents of floods in North East India and cloudburst in Sikkim have resulted in loss of human lives, damage to houses, roads and other infrastructure. It has disrupted normal life and has significant impact on business and industries in these states. The incident of forest fire in Uttarakhand — reported to be 11,256 incidents in the year 2023-2024 and spread in many districts — has caused heavy damage to the biodiversity of the region. These incidents highlight the need to look into the approach followed by Government in dealing with disaster and climate resilience and whether there is need for course correction to contain such massive loss of life, property, business, beside other long-term impacts on the environment and ecology. As per the Global Assessment Report on Disaster Risk Reduction, 2025 (GAR) published by UN Office on Disaster Risk Reduction, the economic cost of disaster is increasing every year. From an average of $70-80 billion a year (1970-2000), the annual cost is now $180-200 billion. The real cost of disaster is estimated to be $2.3 trillion when other related aspects are taken into account. India itself suffered economic losses of about $12 billion in 2023 against an average of $8 billion (2013-2021). Some estimates project the loss of about 2 per cent GDP due to disaster in the medium term. The trend is showing substantial increase in losses and likely to increase in future. Disaster happens almost in all countries across the world and has become a very regular phenomenon, thus affecting the community, infrastructure, flora and fauna, environment and economy. In India, the Disaster Management Act, 2005 provides the framework for effective management of the disasters which include, besides the responses to deal/manage after the occurrence of event, provision for implementing measures in prevention of danger or threat of any disaster. Section 6 of the Act inter alia authorises the NDMA/SDMA — national/state authority — to lay down guidelines to be followed by all departments by integrating the disaster plan in their existing schemes and programmes. It also prescribes for making disaster plan at various level/department of the Government and also allocating the resources in their budget proposal for the same.Has the Act and its provisions been able to enthuse every departmental functionary at all levels to appreciate and understand the need to take steps necessary for mitigating and addressing the causes and factors leading to disaster? Though the response of the administrative machinery has been laudable after the event (disaster/calamity) has happened, their support in addressing the causes/factors has not been very encouraging. The seriousness to be taken by every department of the Government in designing and developing programmes and making them integral part of their functioning does need a lot of improvement. The committee approach at various levels has not been able to mainstream the disaster mitigation and related issues addressed appropriately and with desired sincerity in view of large scale and long-term consequences.There are six main types of disasters — earthquake, floods, storms, heatwaves, forest fire and droughts — which accounted for more than 95 per cent of direct losses noticed/accounted in disasters across the world. The losses include environmental, human displacement cost, health impact, and other social cost including loss of education and business. Disaster impacts almost every walk of life . Almost every sector of the economy — from agriculture, forest, fisheries, small and medium industries and labour — are affected in disaster. In case of special children and Divyang, disaster is a way of life for them as they encounter it every day. This means that every department/institution of the Government needs to design programmes/schemes for mitigation of disaster. For example, a disaster by flooding will require measures from Irrigation Department (to design control measures), Public Works, Agriculture, Animal Husbandry, Food and Civil Supplies, Education, Forest, Social Welfare/Revenue, Education, Police, Health. This reflects the need for dovetailing the disaster and climate resilience programmes in every department so as to facilitate preventative as well as effective management aspects of such events.Central level and state level bodies with mainly coordination function do not seem to suffice this requirement. Most Government bodies think that disaster and climate resilience are issues to be addressed by Disaster Department or Forest and Environment Departments.The exigencies of dealing with climate resilience are not integral to their functioning. Disasters destabilise national economy, strain public finances, deepen poverty and inequality and disrupt long-term development gains, beside social and psychological impact on the community. One example of the disaster is on children — most vulnerable section of the society. At least 242 million pre-primary and upper-secondary students have experienced school disruptions due to climate events in 2024 across 85 countries or territories and three-quarters (74 per cent) of those affected students are in low- and lower-middle-income countries.In India too, schools are generally the first one affected in any disaster — closed or used as shelter. Nowadays extreme weather events such as heatwave, pollution especially in the urban areas are having serious and long-term impact on the students. The main events leading to nationwide school disruptions in 2024 in at least 20 countries were heatwaves, tropical cyclones, storms, and floods largely influenced by ongoing climate change. It is estimated that globally 90 per cent of children are exposed to one or more major climate and environmental hazard.

# India's quiet power: How yoga became the world's breath of unity

From UN halls to public parks across continents, yoga has become more than exercise; it's a shared language of breath and balance. And in a fractured world, that quiet connection may be India's most revolutionary contribution yet In a world constantly jostling for attention, through missiles, money, and media, India has managed to slip something quietly into the global bloodstream: yoga. Not just the stretch-on-a-mat version that floods Instagram, but the real thing, an ancient, rooted philosophy that has slowly become one of the most persuasive tools of soft power diplomacy in the 21st century. It's not flashy, it doesn't demand loyalty, but it lingers; and that's where its magic lies.For the past 10 years, yoga's rise has been deliberate, strategic, and honestly, quite beautiful to watch. The turning point came in 2014 when Prime Minister Narendra Modi proposed the idea of an International Day of Yoga at the United Nations.177 countries backed it, not because they wanted to do India a favour, but because yoga had already embedded itself in their societies. That was the win, not just the declaration itself, but the global readiness to accept that this was more than India's past; it was part of humanity's future.In 2024, that symbolic circle came full with PM Modi leading the Yoga Day celebrations at the UN Headquarters in New York, in the very halls where he had first proposed it.Over 180 nationalities came together in a collective breath, a rare moment of unity in a fragmented global order. American singer Mary Millben's soulful rendition of India's national anthem at the event added a layer of cultural grace that moved many to tears.It wasn't just a diplomatic spectacle; it was a deeply human moment, where art, breath, and belief converged into something much larger than protocol. In that gathering of movement and stillness, India didn't just host the world, it held it.Since then, June 21 has transformed from a cultural celebration into something much deeper, a show of presence, not power; of balance, not bluster. And that's what makes yoga such an exceptional soft power tool.It doesn't yell, it invites. It doesn't push a product; it offers a practice. While other cultural exports often come dressed in capitalism or carry subtle imperial agendas, yoga feels clean, disarming even. Its strength lies in its quietness.From New York to Nairobi, Tokyo to Toronto, the sight of thousands moving together in breath and stillness is not just aesthetic, it's symbolic. In a time where nations scream over each other, yoga listens, and people respond.Back home, the Ministry of Ayush has played a crucial role in deepening this influence. From local wellness programs and school modules to international MOUs and yoga certification frameworks, the past two decades have seen real, measurable investment in making yoga accessible, authentic, and global. This isn't just branding, it's cultural stewardship, and it matters. Because when a country not only preserves but exports its deepest values, and does so with humility, it earns something far more valuable than visibility; it earns trust.This year, the International Day of Yoga 2025 campaign is themed "Yoga for One Earth, One Health", a line that captures, in five words, everything the world is craving: connection, sustainability, healing.After years of pandemic panic, mental health breakdowns, and climate anxiety, the idea that the health of our bodies is directly tied to the health of our planet doesn't feel like a philosophy anymore; it feels like a necessity.Ayush's campaigns this year reflect that urgency. Over 30,000 organisations are joining the 'Yoga Sangam', turning parks,



schoolyards, hospitals, and railway platforms into yoga grounds. These aren't token events; they're public declarations that India's contribution to global peace and wellbeing will not be transactional, it will be transformative.And then there's YogAndhra 2025, one of the most ambitious state campaigns we've seen in years. Two crore people, a month-long activation, a mass event along the Visakhapatnam coastline; it's massive, and honestly, deeply moving.Not because of the numbers, but because of what they represent: ordinary people coming together, voluntarily, in a moment of pause.That's the real diplomacy, not the flags, not the official handshakes. Just breath, stillness, surrender; and in that shared silence, India speaks louder than any press release ever could.What makes all of this even more powerful is the tenor of yoga itself. It's not ornamental, it's foundational. Yoga doesn't demand performance, it demands presence.And in a hyper-digitised, algorithm-driven world, that's revolutionary. Yoga has no nation, but it does have an origin; and every time someone anywhere rolls out a mat and begins their practice, they are, whether they know it or not, engaging with India, not politically, but spiritually and philosophically. That's legacy, and that's how soft power works.Health diplomacy is another layer in this story that often gets overlooked. In a time when the world is buckling under non-communicable diseases, burnout, and post-pandemic trauma, India's offering isn't just ancient, it's relevant.Yoga is preventive and sustainable; it teaches you to listen to your body, manage your mind, and regulate your breath.That's public health without a prescription. It's affordable, scalable, and deeply human. The fact that international bodies like the WHO are now aligning with Ayush to explore integrative health models is no coincidence; it's recognition.But to fully understand yoga's impact, you have to go beyond the policy speak.Yoga isn't about flexibility; it's about balance. It's not about how you look, it's about how you feel. It doesn't sell transformation in 21 days; it teaches you to surrender to slow, patient evolution.When someone in Buenos Aires Berlin or Bengaluru sits in silence, they're not just accessing a wellness tool; they're entering a cultural portal, one that leads, always, back to India.And that's what makes yoga such a rare diplomatic asset. It doesn't just generate influence; it generates affection. It's not transactional. It's not about lobbying.It's about resonance, and resonance lasts. India, through yoga, is not trying to dominate global narratives. It's anchoring them, centring them, reminding the world that wellness, at its core, is not a luxury; it's a right. And that stillness, in a fractured, frantic world, is not weakness; it's power.So as India gears up for another powerful edition of IDY, it's not just about the scale of participation or the number of countries involved. It's about what yoga continues to signify: that even in a global order shaped by conflict, chaos, and competition, there is space, sacred, silent, strong; for something slower, deeper, and more human. Yoga isn't just India's cultural gift; it's its geopolitical signature. Not loud, but lasting.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM










# మళ్లీ నోరు జారిన సంజయ్ మంజ్రేకర్.. కోహ్లీపై అనుచిత వ్యాఖ్యలు!




టీమిండియా మాజీ క్రికెటర్, వివాదాస్పద కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ మరోసారి నోరు జారాడు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ పేరు ప్రస్తావించకుండా అతన్ని కించపర్చాడు. దాంతో మంజ్రేకర్‌పై కోహ్లీ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా శుక్రవారం ప్రారంభమైన భారత్ వర్సెస్ ఇంగ్లండ్ తొలి టెస్ట్‌కు సంజయ్ మంజ్రేకర్ కామెంటేటర్‌గా వ్యవహరిస్తున్నాడు.ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. ముఖ్యంగా బౌలింగ్‌కు అనుకూలంగా ఉండే ఫస్ట్ సెషన్‌లో ఓపికగా బ్యాటింగ్ చేశారు. ఇంగ్లండ్ బౌలర్లు సంధించిన ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీలను తెలివిగా వదిలేసారు. ఈ సందర్భంగా కామెంట్రీ ప్యానెల్‌లో ఉన్న సంజయ్ మంజ్రేకర్.. రాహుల్-జైస్వాల్‌ను అభినందిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు.

**గెలికి మరి ఔటయ్యేవాడు..**

రాహుల్, జైస్వాల్ ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్ వదిలేయడాన్ని సంజయ్ మంజ్రేకర్ ప్రత్యేకంగా ప్రశంసించాడు. ఈ క్రమంలోనే కోహ్లీని కించపర్చేలా వ్యాఖ్యలు చేశాడు. 'ఒక మాజీ బ్యాటర్‌కు ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్ ఆడటం అలవాటు. వాటిని ఆడి అతను తరుచూ ఇబ్బందుల్లో పడేవాడు. కానీ ఈ ఇద్దరు (జైస్వాల్, రాహుల్) ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్‌ను తెలివిగా వదిలేస్తున్నారు.' అని మంజ్రేకర్ తన వ్యాఖ్యానంలో చెప్పుకొచ్చారు.సంజయ్ మంజ్రేకర్ ఎవరి పేరు ప్రస్తావించకపోయినా.. కోహ్లీని ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేశాడనే విషయం స్పష్టంగా అర్థమవుతోంది. భారత క్రికెట్‌లో విరాట్ కోహ్లీ మాత్రమే ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్‌కు ఎక్కువగా ఇబ్బంది పడ్డాడు. 2014 ఇంగ్లండ్ పర్యటనతో పాటు ఆసీస్ గడ్డపై కూడా కోహ్లీ ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్ ఆడబోయి వికెట్ పారేసుకున్నాడు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోనూ కోహ్లీ ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్ ఆడబోయే మూల్యం చెల్లించుకున్నాడు.

**నోటి దూల తీరలేదు..**

ఈ క్రమంలోనే సంజయ్ మంజ్రేకర్ పేరు ప్రస్తావించకపోయినా.. కోహ్లీని ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేశాడనే విషయం స్పష్టంగా అర్థమవుతోంది. సంజయ్ మంజ్రేకర్‌పై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంజ్రేకర్ నోటి దూల ఇంకా తీరలేదని మండిపడుతున్నారు.సంజయ్ మంజ్రేకర్ గతంలో కూడా రవీంద్ర జడేజాతో పాటు ఇతర ఆటగాళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. అతని వివాదాస్పద శైలి నేపథ్యంలో కామెంట్రీ ప్యానెల్ నుంచి బీసీసీఐ కొన్నాళ్ల పాటు మంజ్రేకర్‌ను దూరంగా కూడా ఉంచింది. అయినా అతని తీరును మార్చుకోలేదు.

**భారత్ భారీ స్కోర్..**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్లకు 359 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. యశస్వి జైస్వాల్(159 బంతుల్లో 16 ఫోర్లు, సిక్స్‌తో 101), శుభ్‌మన్ గిల్(127 బ్యాటింగ్) సెంచరీలతో చెలరేగగా.. రిషభ్ పంత్(65 బ్యాటింగ్) హాఫ్ సెంచరీతో రాణించాడు. కేఎల్ రాహుల్(42)కీలక ఇన్నింగ్స్ ఆడాడు. టీమిండియా టాప్-5 బ్యాటర్లలో సాయి సుదర్శన్(0) ఒక్కడే విఫలమవ్వగా.. మిగతా బ్యాటర్లంతా రాణించారు.ఇంగ్లండ్ బౌలర్లలో బెన్ స్టోక్స్ రెండు వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్ ఓ వికెట్ తీసాడు.

# 'కుబేర' మూవీ రివ్యూ




**నటీనటులు:** ధనుష్- అక్కినేని నాగార్జున- రష్మిక మందన్నా- జిమ్ సర్భ్- దలిప్ తాహిల్- సునైనా- హరీష్ పేరడి- షాయాజి షిండే-భాగ్యరాజ్ తదితరులు
**సంగీతం:** దేవిశ్రీ ప్రసాద్
**ఛాయాగ్రహణం:** నికేత్ బొమ్మి
**రచనా సహకారం:** చైతన్య పింగళి
**నిర్మాతలు:** సునీల్ నారంగ్- పుస్కుర్ రామ్మోహన్ రావు
**రచన-దర్శకత్వం:** శేఖర్ కమ్ముల

ధనుష్.. నాగార్జున.. శేఖర్ కమ్ముల.. ఎవ్వరూ ఊహించని కాంబినేషన్ ఇది. వీరి కలయికలో మొదలైన 'కుబేర' ఆరంభం నుంచి ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తూనే ఉంది. టీజర్.. ట్రైలర్ తో అంచనాలను మరింత పెంచిన ఈ చిత్రం.. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఆ అంచనాలను 'కుబేర' ఏమేర అందుకుందో చూద్దాం పదండి.

**కథ:** దేవా (ధనుష్) ఒక అనాథ. చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన అతను.. బిచ్చగాడిగా మారతాడు. తిరుపతిలో అడుక్కుంటూ జీవిస్తున్న అతణ్ని నీరజ్ చోప్రా (జిమ్ సర్భ్) అనే పెద్ద వ్యాపారవేత్తకు చెందిన మనుషులు తీసుకెళ్తారు. దేవాతో పాటు ఇంకో ముగ్గురు బిచ్చగాళ్లను ఒక పెద్ద కుంభకోణానికి పావులుగా వాడుకోవాలని అనుకుంటాడు నీరజ్. తన చేతికి మట్టి అంటకుండా ఈ పనిని పూర్తి చేసే బాధ్యతను మాజీ సీబీఐ అధికారి అయిన దీపక్ (నాగార్జున)కు అప్పగిస్తాడు నీరజ్. వాళ్లు అనుకుంటున్న పని సాఫీగా సాగిపోతున్న సమయంలో.. చిన్న ఇబ్బంది తలెత్తి దేవా వారి నుంచి తప్పించుకుంటాడు. దీంతో మొత్తం గందరగోళం నెలకొంటుంది. ఇంతకీ బిచ్చగాళ్లతో నీరజ్ మనుషులు చేయించాలనుకున్న పనేంటి.. సీబీఐ అధికారిగా పని చేసిన దీపక్ ఇలాంటి పనిలో ఎందుకు భాగం అయ్యాడు.. ఇంతకీ దేవా వీళ్లకు దొరికాడా లేదా? వాళ్ల మిషన్ ఏమైంది? ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

**కథనం-విశ్లేషణ:** ఒక దర్శకుడి నుంచి కొన్ని సినిమాలు వచ్చాక.. అతడి శైలి మీద ఒక అభిప్రాయం ఏర్పడిపోతుంది. తన నుంచి ఓ కొత్త చిత్రం రాబోతోందంటే అదెలా ఉండొచ్చు అని ముందే ఒక అంచనాకు వచ్చేస్తాం. అలా శేఖర్ కమ్ముల మీద ఉన్న అభిప్రాయంతో.. అంచనాతో 'కుబేర' ప్రోమోలు చూసిన వాళ్లంతా కచ్చితంగా ఆశ్చర్యపోయే ఉంటారు. ఆ ప్రోమోలు చూస్తే అతను ఈసారి ఏం తీశాడన్నది సరిగా అర్థం కాకపోయినా.. తనకు అలవాటైన సినిమా మాత్రం ఇది కాదని స్పష్టమైంది. ఓవైపు ఇది శేఖర్ కమ్ముల మార్కు సినిమా కాదనే అంచనాతో.. ఇంకోవైపు ట్రైలర్ చూసి కథేంటో అర్థం కాని అయోమయంతో.. ప్రి నోషన్స్ అంటూ ఏమీ లేకుండా 'కుబేర' థియేటర్లోకి అడుగు పెట్టే ప్రేక్షకులను ఇది సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తుంది. మొదలైన తొలి సన్నివేశం నుంచి తెరపై జరిగే ప్రతి విషయం ఆసక్తికరంగా అనిపిస్తూ.. తర్వాత ఏం జరుగుతుందా అనే ఉత్కంఠ రేకెత్తిస్తూ.. ఏం జరగబోయేది అంచనా వేయలేని విధంగా సాగుతూ.. మూడు గంటల పాటు ప్రేక్షకులను వేరే ప్రపంచంలోకి కూర్చోబెట్టి ఉర్రూతలూగిస్తుంది 'కుబేర'. "మీరు ఎప్పుడూ చూడనిది చూస్తే ఎలా షాకవుతారో.. ఈ సినిమా చూసినపుడూ అలాగే ఆశ్చర్యపోతారు. వావ్ ఇదేం చిత్రంరా అనిపించేలా ఉంటుంది" అంటూ కమ్ముల రిలీజ్ ముంగిట విలేకరులతో అన్నాడు. ఇలా తమ సినిమాల గురించి రిలీజ్ ముందు అందరూ గొప్పలు పోయేవాళ్లేలే కానీ.. 'కుబేర' చూశాక మాత్రం శేఖర్ మాటలు అక్షర సత్యం అనిపిస్తాయి. నిజంగా ఇది ఎప్పుడూ మనం చూడని సినిమా. చూశాక వావ్ అనుకునే చిత్రం.

ప్రపంచంలోనే అతి పెద్ద ధనవుతుండు కావాలని ఆశపడి- అందుకోసం ప్రజలకు సొంతమైన ప్రకృతి వనరును చెడబట్టాలని చూసే ఒక వ్యాపారవేత్త.. చిన్నప్పుడే అందరినీ కోల్పోయి అనాథగా మారి-కడుపు నింపుకోవడం కోసం బిచ్చమెత్తుకునే పేదవాడు.. ఈ ఇద్దరికీ మధ్య జరిగే పోరే 'కుబేర'. ఈ ఐడియా క్రేజీగా వినడానికి క్రేజీగా అనిపించొచ్చు. కానీ ఈ పాయింట్ మీద ఒక కథ రాసి.. మూడు గంటల పాటు బిగి సడలకుండా నరేట్ చేయడం సామాన్యమైన విషయం కాదు. శేఖర్ కమ్ముల ఈ పనిని గొప్ప నైపుణ్యంతో చేశాడు. హీరో అంటే ఇలాంటి లక్షణాలుండాలి.. విలన్ పాత్ర ఇలా ప్రవర్తించాలి.. సహాయ పాత్రల పరిధి ఇంతమేరకు ఉండాలి.. ఇంట్రో ఇలా.. ఇంటర్వెల్ బ్యాంగ్ అలా.. అంటూ ఏ రూల్స్ పెట్టుకోకుండా.. కేవలం ఒక కథను పకడ్బందీగా చెప్పడానికి మాత్రమే ప్రయత్నించాడు శేఖర్. హీరో అయినా.. విలన్ అయినా.. ఓ ప్రత్యేక పాత్ర అయినా.. అందులో ఇమిడిపోయాయి తప్ప ఏదీ కథను దాటి ప్రవర్తించదు. ఏ పాత్రా కృత్రిమంగా అనిపించదు. అదే సమయంలో మొనాటనీ తెప్పించదు. ఎమోషన్ పండినా.. ఎలివేషన్ కుదిరినా.. ఆలోచింపజేసే ఒక డైలాగ్ పడినా.. అవి కథ పరిధిలోనే ఉంటాయి. ఒక భారీ కుంభకోణానికి సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకోవడం తర్వాత.. ఆ తర్వాత జరిగే సిరీస్ ఆఫ్ ఈవెంట్స్ నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. ఆరంభ సన్నివేశాలతో కథ మీద ఒక ఐడియా వచ్చినా.. తర్వాతి పరిణామాలు ప్రేక్షకులు ఊహించని విధంగా ఉంటాయి. మూడు గంటల పాటు ప్రేక్షకులను గెస్సింగ్ లో ఉంచుతూ.. కథనం నడుస్తుంది. ఏ దశలోనూ కథ ఆగకుండా పరుగులు పెట్టడంతో ప్రేక్షకులు ఏ దశలోనూ డీవియేట్ అవ్వరు.

'క్లాస్ వార్' అన్నది చాలా పెద్ద సబ్జెక్ట్. ఆ నేపథ్యంలో సినిమా అంటే ప్రీచీగా ఉంటుందని అనుకుంటాం. కానీ ఎక్కడా క్లాసులు పీకకుండా.. మొనాటనస్ సన్నివేశాలు లేకుండా.. థ్రిల్లర్ స్టయిల్లో ఈ సబ్జెక్టుని డీల్ చేశాడు. రేసీ స్క్రీన్ ప్లే వల్ల సినిమా థ్రిల్లింగ్ గా సాగుతుంది. అదే సమయంలో హృద్యమైన సన్నివేశాలు.. బలమైన డైలాగులతో ఇవ్వాల్సిన సందేశాన్ని కూడా ఇస్తుంది. "నాది నాది.." అంటూ మొదట్లో విలన్ పాత్రను సూచిస్తూ సాగే పాట.. చివర్లో "మాది మాది.." అంటూ హీరో దృక్కోణంలో ముగియడం.. 'కుబేర' ఎసెన్సుని తెలియజేస్తుంది. సినిమాతో ఒక విషయాన్ని ఎంత బలంగా చెప్పొచ్చుదానికి ఇది ఉదాహరణ. రచయితగా-దర్శకుడిగా శేఖర్ కమ్ములది ఎంత గొప్ప స్థాయి అన్నది ఇక్కడే అర్థమవుతుంది. ఎవరైనా ఈ కథ వింటే ఈ రోజుల్లో ఇంత సీరియస్ సబ్జెక్టా.. దీన్ని ఎవరు చూస్తారు అనుకుంటారు. కానీ అంత సీరియస్ సబ్జెక్టుని రేసీ స్క్రీన్ ప్లేతో జనరంజకంగా మార్చాడు శేఖర్. అదే సమయంలో చెప్పాలనుకున్న మంచి విషయాలనూ బలంగా చెప్పాడు. బిచ్చగాడి పాత్రను హీరోగా చూపించి 'బిచ్చగాడు' సినిమా కల్ట్ స్టేటస్ సాధిస్తే.. అదే పాత్రను ఇంకో కోణంలో మరింత ప్రభావవంతంగా తెరపై చూపించి 'కుబేర' మార్కులు కొట్టేస్తుంది. కొన్ని సీన్లలో లాజిక్కులు మిస్సవడం.. అక్కడక్కడా సన్నివేశాలు కన్వీనియెంట్ గా సాగడం.. లక్షల కోట్ల అధిపతికి చెందిన మనుషులు ఒక మామూలు బిచ్చగాడిని పట్టుకోలేక అవస్థలు పడడం.. తన వల్ల ఆ స్థాయి వ్యక్తి చిక్కుల్లో పడడం.. లాంటి అంశాలు 'కుబేర'లో కొంచెం ఇబ్బందిగా అనిపిస్తాయి. కానీ కావాల్సినంత 'హై' ఇచ్చే 'కుబేర'లో అవన్నీ చిన్న విషయాల్లా అనిపిస్తాయి. ఇది కచ్చితంగా ఇంతకుముందెప్పుడూ చూడని కొత్త కథ. ఏం చూడబోతున్నామో తెలియకుండా థియేటర్లలో అడుగు పెట్టి.. ఇక్కడ చూసింది చాన్నాళ్లు గుర్తు పెట్టుకుంటాం.

**నటీనటులు:** శేఖర్ కమ్ముల సినిమాల్లో ఎవరూ నటిస్తున్నట్లు అనిపించదు. బిహేవ్ చేస్తున్నట్లే ఉంటుంది. 'కుబేర'లో కూడా అదే చూస్తాం. ఎలాంటి పాత్రలో అయినా పరకాయ ప్రవేశం చేసే ధనుష్.. బిచ్చగాడి పాత్రలో ఎంత గొప్పగా ఒదిగిపోయాడో మాటల్లో చెప్పలేం. స్టార్ ఇమేజ్ ఉన్న మరే హీరో అయినా ఇలాంటి పాత్ర చేయడానికి ఒప్పుకుంటాడా అంటే సందేహమే. ఈ పాత్రలో ధనుష్ ను తప్ప ఇంకెవ్వరినీ ఊహించుకోలేనట్లుగా.. రవ్వంత కూడా ఇమేజ్ ఛాయలు పడకుండా.. బిచ్చగాడి పాత్రను అద్భుతంగా చేశాడతను. కొన్ని నిమిషాల్లోనే అక్కడున్నది ధనుష్ అని మరిచిపోయి దేవా అనే బిచ్చగాడి పాత్రను మాత్రమే చూసేలా అతను ఆ పాత్రను అద్భుతంగా పోషించాడు ధనుష్. పాత్రకు సంబంధించి చిన్న చిన్న విషయాలను కూడా తన బాడీ లాంగ్వేజ్.. నటనతో తెరపై చూపించిన విధానానికి ఆశ్చర్యపోవాల్సిందే. తన నట కిరీటంలో ఇది మరో కలికితురాయి అవుతుందనడంలో సందేహం లేదు. కొంచెం తమిళ వాసనలు ఉన్నప్పటికీ.. ఎంతో శ్రద్ధగా డబ్బింగ్ కూడా చెప్పాడతను. దీపక్ పాత్రలో నాగార్జునను చూడడం చాలా కొత్తగా అనిపిస్తుంది. ఆయన కూడా ఇమేజ్ చొక్కాను పక్కన పడేసి నటించాడు. పాత్రకు తగ్గట్లుగా సటిల్ గా నటించి మెప్పించాడు నాగ్. ఆయన కెరీర్లో ఇది చాలా ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ పాత్ర అవుతుంది. సమీర పాత్రలో రష్మిక కూడా రాణించింది. స్క్రీన్ టైం తక్కువే కానీ.. తన పాత్రా సినిమాలో చాలా కీలకమే. ఒక మామూలు మధ్య తరగతి అమ్మాయిగా ఆమె తన పాత్రలో ఇమిడిపోయింది. ఇక విలన్ పాత్ర కొంచెం రొటీన్ అనిపించినా.. జిమ్ సర్భ్ దానికి వైవిధ్యం తీసుకొచ్చాడు. కనిపించినపుడల్లా ప్రేక్షకుల అటెన్షన్ రాబట్టాడు. సునైనా.. షాయాజి షిండే.. దలిప్ తాహిల్.. భాగ్యరాజ్.. హరీష్ పేరడి.. వీళ్లందరివీ చిన్న చిన్న పాత్రలే అయినా బాగా చేశారు.

**సాంకేతిక వర్గం:** దేవిశ్రీ ప్రసాద్ అనగానే తన సంగీతం ఇలా ఉంటుందని ఒక ముద్ర పడిపోయింది. కానీ తన ఫిల్మోగ్రఫీలో 'కుబేర' వైవిధ్యమైన సినిమాగా నిలుస్తుంది. కథను అనుసరించి తన శైలిని పక్కన పెట్టి అతను డిఫరెంట్ మ్యూజిక్ ఇచ్చాడు. సన్నివేశాల తాలూకు ఇంటెన్సిటీ ఇంకా పెంచి.. ప్రేక్షకులను సినిమా అంతా ఒక మూడ్ లో ఉండేలా చేయడంలో బ్యాగ్రౌండ్ స్కోర్ కీలక పాత్ర పోషించింది. ఇక పాటల్లో 'నాది నాది' స్టాండౌట్ గా నిలుస్తుంది. సినిమాలో సిగరెట్ సాంగ్స్ ఏమీ లేవు. అన్నీ కథలో మిళితం అయినవే. నికేత్ బొమ్మి ఛాయాగ్రహణం సినిమాలో మరో హైలైట్. విజువల్స్ పరంగా కూడా సినిమా భిన్నంగా కనిపించేలా అతను జాగ్రత్త పడ్డాడు. నిర్మాణ విలువలు బాగున్నాయి. ఎక్కడా రాజీ పడకుండా మంచి క్వాలిటీతో సినిమాను నిర్మించారు. రైటర్ కమ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల.. తనకు అలవాటైన దారి నుంచి పక్కకు వచ్చి ఒక గొప్ప కథను నరేట్ చేశాడు. చైతన్య పింగళి సహకారంతో గొప్ప కథను రాసి.. అంతే గొప్పగా తెరపైకి తీసుకొచ్చాడు. శేఖర్ నుంచి ఇలాంటి హార్డ్ హిట్టింగ్ డ్రామాను ఊహించలేం. తన కంఫర్ట్ జోన్ నుంచి బయటికి వచ్చి అతను అందించిన సర్ప్రైజ్ ఇది. రైటింగ్.. టేకింగ్.. అన్నింట్లోనూ ఒక ఇంటెన్సిటీ చూపించాడు శేఖర్. తన కెరీర్లో ఎంతో వైవిధ్యమైన.. అలాగే ఉత్తమ చిత్రాల్లో ఒకటిగా 'కుబేర' నిలుస్తుంది.

# ప్రొడ్యూసర్‌గా మారబోతోన్న మరో టాలీవుడ్ హీరో




ఈమధ్య కాలంలో టాలీవుడ్ హీరోలు వరుసగా నిర్మాణ బాధ్యతలతో మరింత బిజీ అవుతున్నారు. ఇప్పటికే నాని ఆ ట్రాక్ లో దూసుకెళ్తున్నాడు. ఇక మరికొందరు స్టార్స్ కూడా ఇతర ప్రొడక్షన్ లతో కలిసి అలా ముందుకు సాగుతున్నారు. ఇక ఇప్పుడు ఎనర్జిటిక్ స్టార్ రామ్ కూడా సొంతంగా సినిమా నిర్మాణంలోకి వెళుతున్నట్టు తెలుస్తోంది.తన కెరీర్‌లో మాస్ మేకోవర్‌తో ప్రయోగాలు చేస్తూ వచ్చినా.. ఇటీవల చేసిన కొన్ని చిత్రాలు ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో కొంత వెనుకబడినట్టే అయింది. ప్రస్తుతం 'ఆంధ్ర కింగ్ తాలూకా' అనే డిఫరెంట్ డ్రామాలో నటిస్తున్నాడు రామ్. ఇక ఈ సినిమాలో కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటిస్తున్నాడు.ా మహేష్ బాబు దర్శకత్వం వహిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ గ్రాండ్ గా నిర్మిస్తోంది. అయితే సినిమా విడుదల తరువాత రామ్ తదుపరి ప్రాజెక్ట్ ఇంకా ప్రకటించలేదు.లేటెస్ట్ గా ఓ క్రేజీ అప్‌డేట్ సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. రామ్ త్వరలోనే తన స్వంత ప్రొడక్షన్ హౌస్‌ను ప్రారంభించబోతున్నాడట. ఇప్పటి వరకు స్రవంతి మూవీస్ బ్యానర్ పై తన పెదనాన్న కిషోర్ ఆధ్వర్యంలో సినిమాలు చేస్తూ వచ్చిన రామ్.. ఇప్పుడు పూర్తిగా నిర్మాతగా మారబోతున్నాడని సమాచారం. తన స్వంత సంస్థపై సినిమా నిర్మించే పనులు జోరుగా సాగుతున్నాయని తెలుస్తోంది.ఈ ప్రొడక్షన్ హౌస్ నుండి వచ్చే తొలి చిత్రానికి ఓ యువ దర్శకుడు దర్శకత్వం వహించనున్నాడు. ఇది అతని డెబ్యూట్ కావడం విశేషం. త్వరలోనే ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలయ్యే అవకాశం ఉంది. ఇక వచ్చే ఏడాది తొలి నుంచే షూటింగ్ ప్రారంభం కానుందని ఫిలింనగర్ వర్గాలు చెబుతున్నాయి. ఇదొక యాక్షన్ ఎంటర్‌టైనర్ కావొచ్చని టాక్.ఇక రామ్ ఈ ప్రొడక్షన్ హౌస్ ద్వారా తానే హీరోగా చేసే చిత్రాలు మాత్రమే నిర్మిస్తాడా లేక ఇతర హీరోలతో కూడా న్యూ ప్రాజెక్ట్స్‌ను కూడా చేయాలనే ఆలోచనలో ఉన్నాడా? అన్న విషయమై స్పష్టత లేదు. కానీ ఇండస్ట్రీలోని మరో హీరో నిర్మాతగా మారుతున్నాడన్న సంగతే హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఏడాదిలోపు రామ్ తన బ్యానర్ పేరును అధికారికంగా ప్రకటించబోతున్నట్లు సమాచారం.అంతేకాక, అదే రోజు తన తొలి ప్రొడక్షన్ ప్రాజెక్ట్ వివరాలు కూడా వెల్లడి కానున్నాయి. రామ్ తన కెరీర్‌లో కొత్త దశకు అడుగుపెడుతూ నటుడిగా మాత్రమే కాదు.. నిర్మాతగానూ న్యూ కెరీర్ ను ప్రారంభించబోతున్నాడు. రామ్ గతంలో 'ఇస్మార్ట్ శంకర్'తో భారీ హిట్ కొట్టి మాస్ ఆడియన్స్‌ను ఆకట్టుకున్నాడు. ఇప్పుడు నిర్మాతగా కూడా అదే ఎనర్జీతో విజయాలను అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. రామ్ కొత్తగా ఎలాంటి కథలు ఎంచుకుంటాడు తన బ్యానర్ మీద ఎలాంటి ప్రయోగాలు చేస్తాడో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM